ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



శనివారం | 02-05- 2026 | సంపుటి: 17, సంచిక: 30, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


ఆర్టీసీ కార్మికులకు

# వరాల జల్లు

## కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

ఆర్టీసీలో పనిచేస్తున్న ఏ ఒక్క డ్రైవర్‌నూ ఉద్యోగం నుంచి తొలగించబోం

ఆర్టీసీ సమస్యల పరిష్కారమే లక్ష్యం: సీఎం రేవంత్

విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లించేందుకు సత్వర చర్యలు

ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులతో సమావేశం సందర్భంగా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు హామీలు



హైదరాబాద్, మే 1 (ప్రజాకలం) :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులతో సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు హామీలిచ్చారు. సంస్థ భవిష్యత్తుపై కార్మిక సంఘాల నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

తరువాయి 2వ పేజీలో...

తెలంగాణ పోలీస్ దేశంలోనే

# నెం.1

డీజీపీ సీవీ ఆనంద్

నేరగాళ్ల టెక్నాలజీ

పోలీసులకు సవాల్

తెలంగాణ పోలీస్‌శాఖ ఒక బ్రాండ్.. రాజీపడొద్దు



హైదరాబాద్: తెలంగాణ డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. సీవీ ఆనంద్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. 2028 జూన్ వరకు సీవీ ఆనంద్ డీజీపీగా కొనసాగనున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల కోసం అహర్నిశలు కృషి చేస్తామని
డీజీపీ వెల్లడించారు.

2లో



హైదరాబాద్ లో అర్హులైన జర్నలిస్టులందరికీ

# ఇళ్ల స్థలాలు

## జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, మే 1 (ప్రజాకలం) :
అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం నాడు సచివాల యంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్, తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రిగారు సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు.

తరువాయి 2వ పేజీలో...

కార్మికుల సంక్షేమానికి

ప్రజా ప్రభుత్వం

## కట్టుబడి ఉంది



కార్మికులకు మేడే శుభాకాంక్షలు

దీంతో పాటు బాల భరోసా పథకం ప్రారంభం

ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి

అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

సమగ్ర అభివృద్ధి

# దిశగా మంథని

గోదావరిలో స్వచ్ఛ జలాలు ఉండేలా చర్యలు

పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల

శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు



పెద్దపల్లి,మే 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మంథని పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నదిని సందర్శించిన మంత్రి,నదిలో స్వచ్ఛమైన నీరు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న కొత్త మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రి,భవన నిర్మాణంలో కొన్ని మార్పులు సూచించారు.

తరువాయి 2వ పేజీలో...




# ఆర్టీసీ కార్మికులకు వరాల జల్లు

మొదటి పేజీ తరువాయి...

ఆర్టీసీలో పనిచేస్తున్న ఏ ఒక్క డ్రైవర్‌నూ ఉద్యోగం నుంచి తొలగించబోమని సీఎం హామీ ఇచ్చారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసిన కాలానికి సంబంధించి 3 రోజుల వేతనాన్ని తక్షణమే చెల్లించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

సమ్మె సమయంలో కార్మికులపై నమోదైన కేసులను ఎత్తేస్తామన్నారు. నవీకరణ, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్టీసీని ఆధునీకరించే క్రమంలో రెండు భారీ బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు చేస్తామని సీఎం ప్రకటించారు. గాజులరామారంలో 100 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్ నిర్మాణం చేపడతామన్నారు.

అలాగే బహదూర్‌గూడలో 150 ఎకరాల్లో మరో నూతన బస్ టెర్మినల్ ఏర్పాటు చేస్తామన్నారు. డీజిల్ ఖర్చును తగ్గించి, సంస్థను లాభాల బాట పట్టించేందుకు 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. ఈ బస్సులను మెట్రో ట్రైన్, ఎంఎంటీఎస్ సర్వీసులతో అనుసంధానించడం ద్వారా ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వంలో సంస్థ విలీనం ప్రక్రియపై సమగ్ర కార్యాచరణతో రావాలని కార్మిక సంఘం నాయకులకు సీఎం సూచించారు. ఉద్యోగుల వేతన సవరణ అంశాన్ని ప్రభుత్వం పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. ఆర్టీసీ యాజమాన్యానికి, కార్మికులకు మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకొకసారి కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సీఎం సూచించారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీకి ఆదరణతో పాటు ఆదాయం కూడా పెరిగిందని సీఎం హర్షం వ్యక్తం చేశారు. సంస్థకున్న అప్పుల పునర్వ్యవస్థీకరణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, ఆర్టీసీ సమస్యలను 100 శాతం పరిష్కరిస్తామని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

మొదటి పేజీ తరువాయి...

జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాలకు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటె హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిగారిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ దేశంలోనే నెం.1

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీని మరింత వాడుకుంటూ సమర్థంగా పనిచేస్తామని తెలిపారు. శాంతి భద్రతల్లో సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండటం మంచిదని డీజీపీ సూచించారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పనితీరు కనబరిచారని కొనియాడారు. తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ గా ఉందన్నారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారిందన్నారు. నేరగాళ్లు కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారని సీవీ ఆనంద్ వెల్లడించారు. నేరగాళ్లు అనుసరిస్తున్న టెక్నాలజీ పోలీసులకు కూడా సవాలు విసురుతోందన్నారు. సైబర్ నేరాల కట్టడిలో ఎస్పీల పాత్ర కీలకం అన్నారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలన అత్యంత ప్రాధాన్యం అన్న డీజీపీ డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసు బృందం బాగా కృషి చేస్తోందని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయని వివరించారు.

రాష్ట్రస్థాయి ట్రాఫిక్ మేనేజ్ మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేస్తామని డీజీపీ ఆనంద్ స్పష్టం చేశారు. ఉమెన్ సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ సమస్యపై ఫోకస్ పెడతామని డీజీపీ పేర్కొన్నారు.

త్వరలోనే పోలీస్ శాఖ పునర్ వ్యవస్థీకరణ చేస్తామని వెల్లడించారు. పోలీస్ శాఖలో ఖాళీలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. పోలీస్ శాఖలో ఏఐ తీసుకొస్తామని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

# సమగ్ర అభివృద్ధి దిశగా మంథని

మొదటి పేజీ తరువాయి...

ప్రతి గది స్పష్టంగా కనిపించేలా ఉండాలని,సమృద్ధిగా గాలి,వెలుతురు వచ్చే విధంగా నిర్మాణం చేయాలని తెలిపారు.విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని,ప్రతి గదికి కిటికీలు ఉండాలని సూచించారు.అలాగే నిర్మాణంలో ఉన్న ఎంఆర్వో,ఆర్డీవో,సమగ్ర మండల కార్యాలయ సముదాయాలను పరిశీలించి,పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఎంపీడీవో కార్యాలయంలోని పాత భవనాన్ని ఐటి శాఖకు కేటాయించి పునరుద్ధరణ చేపట్టాలని మంత్రి సూచించారు.మంథనిలోని అయ్యగారి చెరువును సందర్శించిన మంత్రి,బండ్ సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,రహదారి క్లియర్ చేసే చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు.అలాగే టాస్క్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి,కొన్ని చిన్న మార్పులు చేయాలని సూచించారు.ఈ పర్యటనలో ఆర్డీవో సురేష్,ఎమ్మార్వో ఆరిఫ్ ఉద్దీన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్,అధికారులు,మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్,వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,తదితరులు మంత్రితో పాటు పాల్గొన్నారు.

**సర్కారీ విద్యార్థులకు 'సాఫ్ట్‌వేర్' పాఠాలు : మంత్రి డి.శ్రీధర్ బాబు**

పెద్దపల్లి,మే 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.శుక్రవారం మంథని పట్టణంలో నిర్వహిస్తున్న సూపర్ సమ్మర్ వేసవి శిబిరాన్ని మంత్రి శ్రీధర్ బాబు సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.టి–ఫైబర్ సంస్థ,సూపర్ టీచర్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాలలో శిక్షణ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను మంత్రి పరిశీలించారు.కంప్యూటర్ ప్రాథమిక నైపుణ్యాలు,ఏఐ రోబోటిక్స్ అనువర్తనాలలో విద్యార్థులు సాధించిన పురోగతిని అభినందించారు.గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక విద్యను చేరువ చేయడంలో టి–ఫైబర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని మంత్రి పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో డిజిటల్ అక్షరాస్యత ఎంతో అవసరమని ఆయన అన్నారు.

రోబోటిక్స్ విభాగంలో విద్యార్థులు రూపొందించిన మూన్ ల్యాండర్ నమూనాను మంత్రి గారికి వివరించారు.అంతరిక్ష పరిశోధనలో దీనికి ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించగా మంత్రి అభినందించారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం మంథని నుండి సుమారు 70 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొంటుండగా,పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 351 మంది విద్యార్థులు ఈ నెల రోజుల కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు.రామగుండం, పెద్దపల్లి,సుల్తానాబాద్ ప్రాంతాలలో వారం రోజుల చొప్పున శిక్షణా తరగతులతో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,విద్యాశాఖ ప్రతినిధులు,కార్యక్రమ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# మే 4 నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు - ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి
- మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతం చేయాలి
- మంత్రులు తుమ్మల, ఉత్తమ్, సిఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

ఖమ్మం, మే 01(ప్రజా కలం న్యూస్ )

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 4 నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు 48 గంటల్లో జరిగేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మే 4 నుంచి నిర్వహించే వ్యవసాయ ప్రత్యేక వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని, మట్టి పరీక్షలు, ఎరువుల సమర్థ వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.




ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కనీస మద్దతు ధర చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో, అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించనున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కార్మికులకు మేడే శుభాకాంక్షలు - దీంతో పాటు బాల భరోసా పథకం ప్రారంభం - ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్










జగిత్యాల్ ప్రతినిధి మే 01(ప్రజాకలం)

జిల్లా సమీకృత కార్యాలయం (ఐడీవోసీ)లో 'మే' డే సందర్భంగా "కార్మిక దినోత్సవం, బాల భరోసా కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కార్మికులందరికి మరియు జిల్లా ప్రజలకు అందరికి మే డే శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నదని తెలిపారు. "బాల భరోసా" కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాదులో ప్రారంభించడం జరిగింది . ఈరోజు జగిత్యాల జిల్లాలో మొట్టమొదటిసారిగా బాల భరోసా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే నషా విముక్తి, బాధితులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని, బాధితులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా, విద్యావంతంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలోనే సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఆర్ బి ఎస్ కే కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉన్నత స్థాయి వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం విషయంలో కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవన నిర్మాణ కార్మికులకు బీమా, ఆర్థిక సహాయం, విద్యా ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, ఇటీవల జరిగిన మేళాలో అనేక మంది యువతకు ఉద్యోగాలు లభించడం సంతోషకరమని అన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా "బాల భరోసా" పథకం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పిల్లల్లో ఉన్న వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా వారి భవిష్యత్తును భద్రపరుస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది సమన్వయంతో సేవలు అందించడం ద్వారా ప్రతి చిన్నారికి నాణ్యమైన ఆరోగ్య సేవలు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఆర్ బి ఎస్ కే కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉన్నత స్థాయి వైద్య సేవలు కూడా అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న బీమా, ఆర్థిక సహాయం, విద్యా ప్రోత్సాహకాలు వంటి పథకాలు వారికి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. ఇక యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, జగిత్యాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో అనేక మంది యువతకు ఉద్యోగాలు లభించడం ఆనందకరమని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని, ప్రజలు కూడా ఈ అవకాశాలను వినియోగించుకొని తమ జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కార్మిక కుటుంబాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. "బాల భరోసా" పథకం ద్వారా 0–5 సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధి లోపాలు, వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి, తగిన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలోనే స్క్రీనింగ్ నిర్వహించి, అవసరమైన పిల్లలను ఆర్.బి.ఎస్.కె కార్యక్రమం ద్వారా ఉన్నత స్థాయి వైద్య సేవలకు పంపిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్మిక కుటుంబాల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సహాయం, వైద్య సేవలు వంటి ప్రయోజనాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలకు యువత మంచి స్పందన ఇస్తున్నారని, ఈ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా "బాల భరోసా" పథకం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, 0–5 సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధి లోపాలు, వైకల్యాలను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో గ్రామ స్థాయిలోనే స్క్రీనింగ్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, అవసరమైన పిల్లలను ఆర్ బి ఎస్ కే ద్వారా ఉన్నత స్థాయి వైద్య సేవలకు అనుసంధానం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో కార్మికుల సంక్షేమానికి సంబంధించి కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ, వారికి లభించే ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, ఇటీవల నిర్వహించిన మేళాలో అనేక మంది యువతకు ఉద్యోగాలు లభించడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూడా ఈ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

మేడే సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుంచి ఉత్తమ ఉద్యోగిగా జిల్లా ఉపాధి కల్పన అధికారిని సత్తమ్మ అదేవిధంగా కార్మిక శాఖ నుంచి అనిల్ కదం, సహాయ కార్మిక అధికారి జగిత్యాల ట్రైనింగ్ డిపార్ట్మెంట్ నుంచి మహేష్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ లను ప్రశంసా పత్రాలతో, శాలువాలతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఉత్తమ పరిశ్రమ ఫ్యాక్టరీ విభాగం నుంచి ప్రభాత్ ఇండస్ట్రీస్ మెట్ పల్లి సెలెక్ట్ చేసి మే డే సందర్భంగా సత్కరించడం జరిగింది. అనంతరం వివిధ సంస్థల్లో, శాఖల్లో ఫ్యాక్టరీల్లో కష్టపడి పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంప్లాయిస్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతులు మీదుగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, జిల్లా లేబర్ ఆఫీసర్ సురేంద్ర కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఏసిటీ విద్యార్థులు, మహిళలు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలం కౌంటర్



## రుద్రంగి లో ఘనంగా మేడే కార్మిక దినోత్సవ వేడుకలు



రుద్రంగి, మే 01, (ప్రజాకలం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మేడే కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఇందిరాచౌక్ లో హమాలీ సంఘం అధ్యక్షుడు అల్లూరి గణేష్, గ్రామ పంచాయతీ ఆవరణలో కార్మిక సంఘం అధ్యక్షుడు కదాసు నర్సయ్య మేడే జెండా ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మేడే వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అలాగే సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు బడుగు సంజీవ్ జెండాను అరిష్కరించారు. కార్మికుల హక్కుల సాధన కోసం సిపిఐఎం పార్టీ పోరాడుతూనే ఉంటూ కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరోబర్ రాజేశం, కదాసు నర్సయ్య, గణేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో మేడే వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 01 (ప్రజాకలం) ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే వేడుకలు మెట్ పల్లి పట్టణంలో పలు కార్మిక సంఘాలల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరుట్ల నియోజకవర్గం యండి షాకీర్ మే డే సందర్భంగా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ ఇంత అభివృద్ధిలో దూసుకొని పోతుందంటే కార్మిక ఘనత కార్మికులే అని వెల్లడించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వలు కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య, విద్యా, పెన్షన్ పథకాలు తీసుకోరావాలని యం డి షాకీర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో సంఘం సెక్రటరీ నవాబ్ , షేక్ మొహమ్మద్, ముజాహిద్, జమాల్, వెల్లుల్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు జకీర్, సైఫ్ అలీ, పోచయ్య, సదుల్ల, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 01 (ప్రజాకలం) పుట్టినరోజు అంటే విందులు, వినోదాలు కాకుండా సాటి మనిషికి ఏదో ఒక విధంగా సహాయం చెయ్యాలి అన్నా ఉద్దేశ్యంతో పుల్ల శ్రీనివాస్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా అత్యవసర సమయంలో తన రక్తం ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పుల్ల శ్రీనివాస్ అమ్మా చారిటబుల్ ట్రస్ట్ స్థాపితం నుండి నిరుపేదలకు నిత్యా అన్నదానం, నిత్యావసర సరుకుల పంపిణీ, పేద ఇంటి ఆడబిడ్డ వివాహానికి చేయుతని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘ సభ్యులు – పాత్రికేయులు ...

## మేడే సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ కు ఉత్తమ అవార్డు అందించిన అదనపు కలెక్టర్ రాజా గౌడ్

### పొన్నం రాజయ్య గౌడ్ ను అవార్డు ఇస్తూ, శాలువాతో సన్మానించిన అధికారులు, సర్పంచ్

ఎండపల్లి, మే 01 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం మండలం లో గుల్లకోట ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజయ్య గౌడ్ ఉపాధి హామీ పనుల లో ఎక్కువ పని దినాలు కల్పించినందుకు గాను మేడే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా లో ఉపాధి హామీ పనులలో ఎక్కువగా పని దినాలు కల్పించినదుకు గాను ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజుయ్య గౌడ్ కు ఉత్తమ అవార్డు రావడం జరిగింది. శుక్రవారం రోజున ఈ అవార్డును జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్, లేబర్ కమిషనర్, గుల్లకోట సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ఇస్తూ శాలువా తో సన్మానించడం జరిగిందని గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ తెలిపారు.



## ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - నూతన కార్యవర్గం ఎన్నిక



జగిత్యాల ప్రతినిధి మే 01(ప్రజా కలం) జిల్లా ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ వైద్యుల సంఘానికి సంబంధించిన కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా వైద్యురాలు అరుణ వ్యవహరించారు. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగగా వైద్యులు అమరేశ్వర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వైద్యులు ముస్కు జైపాల్ రెడ్డి, కోశాధికారిగా గొడికే నవీన్ లతో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం వైద్యుల సేవా సమస్యలు, సిబ్బంది కొరత, పని ఒత్తిడి, మౌలిక సదుపాయాల లోపం, భద్రతా అంశాలు, ప్రమోషన్లు, వేతనాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేయనున్నట్లు వెల్లడించింది. సమావేశంలో పలువురు వైద్యులు మాట్లాడుతూ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వైద్య సేవల మెరుగుదల కోసం వైద్యుల సమస్యల పరిష్కారం కీలకమని అభిప్రాయపడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో వైద్య రంగానికి సంబంధించిన సమస్యలపై అధికారులతో చర్చలు జరిపి పరిష్కార మార్గాలు అన్వేషించనున్నట్లు వెల్లడించారు.

## మెట్‌పల్లిలో ఘనంగా 141వ మేడే వేడుకలు

### పతాకావిష్కరణ చేసిన ఎశమేని గణేష్ - కార్మిక హక్కుల సాధనకే మేడే స్ఫూర్తి
### మేడేను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం అభినందనీయం



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 01 (ప్రజాకలం)

పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మేడే పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్‌తో కలిసి సీనియర్ కార్మికులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. పతాకావిష్కరణ అనంతరం డీజే ఏర్పాటు చేసి కార్మికులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్మిక ఐక్యతను ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎశమేని గణేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాల ఫలితమే మేడే అని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం, సముచిత వేతనం, కార్మిక సంక్షేమం వంటి హక్కులు అనేక త్యాగాల ఫలితంగా సాధించబడినవని గుర్తు చేశారు. కార్మిక సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన మేడే వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను బలహీనపరిచే ప్రమాదం ఉందని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మేడే కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, కార్మిక ఐక్యతకు, హక్కుల పరిరక్షణకు, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతీక అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, హమాలీ సంఘం ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మికులు, మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఎన్‌ఎఫ్‌డీపీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

### - జిల్లా మత్స్యశాఖాధికారి పి.నరేష్ కుమార్ నాయుడు

పెద్దపల్లి,మే 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలోని మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వం కలిగిన మత్స్యకారులందరూ తప్పనిసరిగా ఈ నెల 23 లోపు నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖాధికారి పి.నరేష్ కుమార్ నాయుడు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా అందించే వివిధ సంక్షేమ పథకాలు మరియు రాయితీలను పొందేందుకు ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారు మాత్రమే అర్హులవుతారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గడువులోగా నమోదు పూర్తి చేయని సభ్యులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం వర్తించదని,తద్వారా ప్రమాద భీమా సౌకర్యాన్ని కోల్పోయే అవకాశం ఉందని ఆయన




హెచ్చరించారు. కావున జిల్లాలోని మత్స్యకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,నిర్దేశించిన గడువులోగా తమ వివరాలను నమోదు చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలు మరియు భీమా సౌకర్యాన్ని పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పోరాటాలతోనే శ్రామిక హక్కులు సాధ్యం

### కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలి -అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి,మే 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ డి.వేణు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మే డే సందర్భంగా అన్ని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శాఖలో పనిచేసే ఉద్యోగులందరూ శ్రామికులేనని, మనందరం శ్రమజీవుల మేనని పేర్కొన్నారు. శ్రామిక హక్కులు, ప్రయోజనాలు పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. 1886లో చికాగోలో జరిగిన ఉద్యమాల అనంతరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏర్పడిందని చెప్పారు. భారతదేశంలో 1923 నుండి మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలోని శ్రామిక సంఘాలకు కార్మిక శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికులకు కూడా ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చూడాలని సూచించారు. కనీస వేతనాల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని,జిల్లాలోని సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్,ఎన్‌టీపీసీ,కేశోరం వంటి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం మే డే పురస్కారాలను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ వెంకటరమణ,జిల్లా సహాయ కార్మిక అధికారి మొహమ్మద్ రఫీ,జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా లో పనిచేస్తున్న డీసీఆర్బీ సిఐకి డిఎస్పీ గా పదోన్నతి

### - పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి మే 01 (ప్రజాకలం) :

జిల్లా పోలీస్ శాఖలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కు పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో పని చేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా రక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.




## నాంపల్లి లో గల ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సమర్థ శిక్షణ శిబిరం

### అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో



ధర్మారం, మే 01 : ( ప్రజా కలం ప్రతినిధి ) నాంపెల్లి లో గల హైదరాబాద్ ఎగుజిబిషన్ గ్రౌండ్ లో ఆరు రోజుల సమర్థ శిక్షణ శిబిరం రాష్ట్ర అధ్యక్షులు మిద్దేల జితేందర్ ఆధ్వర్యం లో తేది 27.4.2026 నుండి 02.5.2026 శనివారం రోజు వరకు జరిగే శిక్షణ శిబిరం లో రాష్ట్రంలోనీ 33జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యు లు నియోజకవర్గం అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యదర్శు లు ఈ శిక్షణ శిబిరం లో నైపు ణ్యత, పార్టీ అభివృద్ధి, సామజిక కార్యక్రమాలు ప్రతి సేవాదళ్ కార్యాకర్తలు, నాయకులు సమాజ సేవలో ప్రజల బాదలను ప్రకృతి వైపారీత్యాలు వచ్చినప్పుడు సేవ సహకారం చేస్తుంది సేవాదళ్ 1923లో ప్రారంభం అయి దేశా నికీ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారితో కొట్లాడి జైళ్లకు పోయి స్వతంత్ర ఉద్యమం చేసింది దీనికి మొట్ట మొదటి అధ్యక్షులు పంటిట్ నెహ్రు ఈ దేశ మొదటి ప్రధాని కూడా పంటిట్ నెహ్రు కాంగ్రెస్ సేవాదళ్ ఈ దేశ అభి వృద్ధికి స్వాతంత్ర్యానికి విద్య, ఉద్యోగ, వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేసినది ఈ దేశ అభివృద్ధి చేసేది ఏకైక పార్టీ కాంగ్రెస్ నని బొల్లి స్వామి అన్నారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి మల్లేశం, సంగెం రాజ్ కుమార్, చొప్పదండి సతీష్, ఇంజపూరి కుమార్ పాల్గొన్నట్లు తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి తెలిపారు.

## బాల భరోసా పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి మే 01 (ప్రజాకలం)

జగిత్యాల కలెక్టరేట్ లో శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి బాల భరోసా పథకాన్ని ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఈ పథకంలో 33 ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల సమస్యలు ఉన్న 26 మంది 0 – 5 సంవత్సరాలు ఉన్న అంగన్వాడి చిన్నారులను ఎంపిక చేసి వీరికి ఆర్ బి ఎస్ కే, వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల చేత ప్రత్యేకంగా పరిశీలించడం జరిగింది. చిన్న చిన్న సమస్యలు అయితే ఇక్కడే పరిష్కారం చూపడం, పెద్దగా ఉంటే రిఫర్ చేయడం వంటివి చేయడం జరుగుతుందని డిఎంహెచ్ఓ సుజాత వివరించారు. దీనితోపాటు కలెక్టరేట్లో చిన్నపిల్లల కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా క్రెష్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, వయో వృద్దుల శాఖ డైరెక్టర్ శైలజా, సుజాత, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మెడికల్ ఆఫీసర్ లు, స్పెషలిస్ట్ డాక్టర్ లు, ఆర్ బి ఎస్ కె టీమ్, వైద్యాధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం

శనివారం, మే 2, 2026


# బ్యాలెట్ బాక్సుల్లో భవితవ్యం

ప్రజాస్వామ్య భారత్‌లో ఎన్నికలు అంటే కేవలం ఓట్లు వేయడం మాత్రమే కాదు. ఆ ఓటు ఫలితం ఏంటో తెలుసుకోవాలని ఉత్సుకత ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ముందే ప్రజల నాడిని పట్టుకోవాలని ప్రయత్నించే చర్య సర్వేలు. ప్రస్తుతం 2026లో ఐదు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ కూడా వచ్చాయి. అయితే ఈ సర్వేలు ఎలా చేస్తారు. వీటికి ఉండే చట్టబద్ధత ఏంటీ అనే విషయాలను లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఒపీనియర్ పోల్ లేదా అభిప్రాయ సేకరణ అనేది ఎన్నికలు ప్రారంభంకావడానికి ముందే నిర్వహించే సర్వే. నామినేషన్ల ప్రక్రియకు ముందు లేదా ప్రచారం జరుగుతున్న సమయంలో వీటిని చేపడతారు. ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు, వారి ప్రధాన సమస్యలు ఏంటీ, ప్రచార పద్ధతులు ఓటర్లను ఎంత వరకు ప్రభావితం చేస్తున్నాయి అనేది తెలుసుకోవడానికి సర్వేలు చేస్తారు. శాంపిల్ సైజ్ నుంచి సమాచారాన్ని సేకరిస్తారు. ఎన్నికల ప్రచారం సాగుతున్న కొద్దీ ప్రజల అభిప్రాయాలు మారే ఛాన్స్ ఉంది. అందుకే ఒపీనియన్ పోల్ ఫలితాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. ఎగ్జిట్ పోల్ అనేది ఓటు వేసిన తర్వాత బయటకు వచ్చిన ఓటరు అభిప్రాయాన్ని నేరుగా సేకరించే ప్రక్రియ. ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే పోలింగ్ కేంద్రం వెలుపల ఈ సర్వే చేస్తారు. సర్వే చేసే వ్యక్తులు పోలింగ్ బూత్ బయట వేచి ఉండి, ఓటు వేసి వస్తున్న వారిని మీరు ఎవరికి ఓటు వేశారు అని అడిగి తెలుసుకుంటారు. ఓటరు తన నిర్ణయాన్ని అమలు చేసిన తర్వాత చెప్పే మాటలు కాబట్టి ఇవి ఒపీనియన్ పోల్స్ కంటే కాస్త కచ్చితత్వానికి దగ్గరగా ఉంటాయని భావిస్తున్నారు. అయితే ఇవి కేవలం ప్రాథమిక అంచనాలు మాత్రమే. అధికారిక ఫలితాలు కావు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగడానికి కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని రూల్స్ ఫ్రేమ్ చేసింది. ముఖ్యంగా ఎగ్జిట్ పోల్స్ ప్రసారంపై ఆంక్షలు విధించింది. ఎన్నికలు ఒకటి కంటే ఎక్కువ దశల్లో జరుగుతున్నప్పుడు అన్ని దశల పోలింగ్ పూర్తి అయ్యే వరకు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడించకూడదు. ఇవాళ కూడా దీన్ని అమలు చేసింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై ఆరు గంటలకు ముగిసింది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఆరున్న తర్వాత వెల్లడించారు. ఈ రూల్స్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ ఉంటాయి. మీడియా సంస్థలు, పరిశోధన ఏజెన్సీలు, పోలింగ్ సంస్థలు వివిధ పద్ధతుల ద్వారా డేటాను సేకరిస్తాయి. క్షేత్రస్థాయిలో ఓటర్లతో మాట్లాడటం ద్వారా, టెలిఫోన్ ద్వారా ఓటర్ల అభిప్రాయం తెలుసుకుంటాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో టీంలను పంపించి సమాచారాన్ని సేకరిస్తారు. మరో వైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు అన్ని సర్వేలు డీఎంకే కూటమిదే మళ్లీ అధికారమని అంచనా వేశాయి. కానీ, ఒక్క సంస్థ మాత్రం దళపతి విజయ్ పార్టీ టీవీకే మెజార్టీ స్థానాల్లో గెలిచి, అధికారం చేపడుతుందని తెలిపింది. యాక్సిస్ మై ఇండియా సర్వే విజయ్ పార్టీ సునామీ తథ్యమని జోస్యం చెప్పింది. ఆ సంస్థ అంచనా ప్రకారం టీవీకే 98 నుంచి 120 స్థానాలు, డీఎంకే కూటమి 92 నుంచి 110, అన్నాడీఎంకే కూటమి 22 నుంచి 30 సీట్లలో గెలుస్తుందని పేర్కొంది. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడులో అధికారం చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 118 స్థానాలు. ఆ సర్వే అంచనా నిజమైతే విజయ్ ముఖ్యమంత్రి అవుతారు. అయితే, తుది ఫలితాలు అంచనాలకు దగ్గరగా ఉంటాయా? లేదా? అనేది మే 4న తేలిపోనుంది. అంతేకాదు, అంచనాలు తారుమారై డీఎంకే కూటమి మెజార్టీ మార్క్‌కు దగ్గరగా ఆగిపోతే విజయ్ మద్దతు కీలకమవుతుంది. రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అయితే, గతంలో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో యాక్సిస్ మై ఇండియా సర్వేలు నిజమయ్యాయి. గతంలో ఐదు సందర్భాల్లో మిగతా సంస్థలకు భిన్నంగా దీని అంచనాలు, ఫలితాలకు దగ్గరగా ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి 359 సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఈ అంచనాలకు అనుగుణంగా ఫలితాలు వచ్చాయి. 2024లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, గతేడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల సమయంలోనూ ఖచ్చితంగా అంచనా వేసింది. మధ్యప్రదేశ్‌లో అన్ని సర్వేలూ కాంగ్రెస్ గెలుస్తుందని చెబితే.. యాక్సిస్ మై ఇండియా మాత్రం 140- 162 సీట్లు వస్తాయని జోస్యం చెప్పింది. అన్నట్టుగానే బీజేపీ 163 సీట్లతో మళ్లీ అధికారం నిలబెట్టుకుంది.ఎగ్జిట్ పోల్స్ ఎప్పుడూ ఓట్ల లెక్కింపు రోజున వాస్తవ ఫలితాలుగా మారనప్పటికీ, అవి ప్రజా చర్చను ప్రభావితం చేస్తూ, తుది తీర్పుపై ఉత్కంఠను పెంచుతాయి. ఇక బెంగాల్ విషయానికి వస్తే పీపుల్స్ పల్స్ సర్వే టీఎంసీకి 177 నుంచి 187, బీజేపీకి 95-110 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. మ్యాట్రిజ్ సర్వే టీఎంసీ 125 నుంచి 140, బీజేపీ 146-161 చోట్ల విజయం సాధిస్తుందని పేర్కొంది. అయితే, పీ-మార్క్ సర్వే మాత్రం టీఎంసీ 118-138, బీజేపీ 150-175 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. చాణక్య స్ట్రాటజీస్ కూడా బీజేపీకి ఛాన్స్ ఉందని వెల్లడించింది. బీజేపీకి 150-160 స్థానాలు, తృణమూల్ కాంగ్రెస్‌కు 130-140 స్థానాలు వచ్చే ఛాన్స్ ఉందని తెలిపింది. పోల్ డెయిరీ కూడా కమలం వికసిస్తుందని అంచనా వేసింది. టీఎంసీకి 99 నుంచి 127, బీజేపీకి 142 నుంచి 171, కాంగ్రెస్ 3 నుంచి 5 స్థానాల్లో విజయం సాధిస్తాయని చెప్పింది. జన్మత్ 195 నుంచి 205 స్థానాలు టీఎంసీకి, 80 నుంచి 90 స్థానాలు బీజేపీకి వస్తాయని అంచనా వేసింది. అలాగే, ఎన్డీటీవీ అంచనాలు కూడా టీఎంసీ 146, బీజేపీ 140, ఇతరులు 6 చోట్ల విజయం సాధించే అవకాశం ఉన్నాయని తెలిపాయి.మరి ఈసారి కూడా ఈ సంస్థ అంచనాలు నిజమవుతాయా? అనేది మే 4న తెలుస్తుంది. తమిళనాడు ఎన్నికల్లో తొలిసారి పోటీచేసిన విజయ్.. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదు. ఈ సర్వే అంచనా వేసినట్టు ఫలితాలు ఉంటే.. విజయ్ చరిత్రను తిరగరాయనున్నారు.ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఇస్తున్న సంస్థలు పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఓటింగ్ సరళిని అంచనా వేయడానికి ఈ పద్ధతులను అనుసరించాయి. ఎగ్జిట్ పోల్స్ అనేవి కేవలం సంకేతాలు మాత్రమే ఇవి ఎప్పుడూ కచ్చితంగా ఉంటాయని చెప్పలేం. అనేక సందర్భాల్లో ఎగ్జిట్‌పోల్ అంచనాలు లెక్క తప్పుతుంటాయి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ఒకట్రెండు మినహా మిగతా సర్వే సంస్థల లెక్కలు తెప్పాయి.







# కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

**- వివేకానంద హై స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ శ్రీహరి, వేణుగోపాల్**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 01 (ప్రజాకలం) విద్యార్థులు కష్టంతో పాటు ఇష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విద్యార్థులను చదువుల విషయంలో పాఠశాలల యాజమాన్యాలు కష్టపెడుతున్నాయని ఎప్పటికీ అనుకోకూడదు అని వివేకానంద హై స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ లు శ్రీహరి, వేణుగోపాల్ లు అన్నారు. గత మూడు రోజుల క్రితం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వివేకానంద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగా శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు వందకు వందశాతం మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని ఈ విజయం పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు గర్వించదగ్గ విషయమని విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ - మే 5న పెద్దపల్లిలో ఉద్యోగుల భారీ నిరాహార దీక్ష**



పెద్దపల్లి,మే 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర కేంద్ర జేఏసీ ప్రకటించిన కార్యాచరణలో భాగంగా,ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 5న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీ సామూహిక నిరాహార దీక్షనిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ప్రకటించారు. శుక్రవారం జిల్లాలోని ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల,కార్మిక సంఘాల నాయకులతో నిర్వహించిన కీలక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ పీఆర్సీ అమలు,డీఏల విడుదల, నగదు రహిత ఆరోగ్య భద్రత, పాత పెన్షన్ పునరుద్ధరణ వంటి 4 ప్రధాన డిమాండ్లతో పాటు 64 పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగే ఈ దీక్షా కార్యక్రమం కోసం జిల్లా కలెక్టరుకు ముందస్తుగా వినతిపత్రం అందజేశామని, ఎండాకాలం దృష్ట్యా దీక్షా శిబిరం వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఉద్యోగి ఈ పోరాటంలో భాగస్వాములై దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీజీఓ బాధ్యులు సాజిద్ అలీ,రవీంద్రనాథ్, టీఎన్జీఓ జిల్లా ప్రతినిధులు శ్రీధర్,శిల్ప, ట్రెజరీ ఫోరమ్ నుండి అయిరెడ్డి సందీప్ రెడ్డి,ప్రేమ్,స్వప్న,వెటరినరీ ఫోరమ్ నుండి సౌమ్య,ఉపాధ్యాయ సంఘాల నుండి మెరుగు సతీష్,గుర్రం శ్రీనివాస్,ఎన్. రవీందర్,పుల్ల రాజేందర్,కనుగంటి శ్రీనివాస్,పంచాయితీ సెక్రటరీల సంఘం నుండి సంతోష్,నిశాంత్,ఏఈల సంఘం నుండి పూర్ణచందర్,వినయ్,ఇరిగేషన్ తరఫున కొమురయ్య,రాజప్రసాద్,మెడికల్ ఫోరమ్ నుండి శ్రీనివాస్,లక్ష్మణ్,యునైటెడ్ ఫోరమ్ ప్రతినిధి ముస్తఫా తదితరులు పాల్గొని తమ సంఘాల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# కార్మిక హక్కులను కాలరాస్తే సహించం

**నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలి - సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

పెద్దపల్లి,మే 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని,పారిశ్రామిక యజమానులకు లబ్ధి చేకూర్చేలా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు.శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఎర్రజెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ నేడు కార్మికులు అనుభవిస్తున్న 8 గంటల పని విధానం, కనీస వేతనాలు,ఇతర సౌకర్యాలు ఎంతోమంది కార్మికుల త్యాగాల ఫలితమేనని గుర్తుచేశారు.1886లో అమెరికాలోని చికాగో నగరంలో హేమార్కెట్ వద్ద జరిగిన వీరోచిత పోరాటమే ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా మారిందన్నారు. ఆ పోరాట స్ఫూర్తితోనే నేడు మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా మరో రణరంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలోని కోట్లాది మంది అసంఘటిత రంగ కార్మికులు,కూలీలు, నిరుద్యోగ యువతను ఈ కొత్త లేబర్




కోడ్లు రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల హక్కులను హరించే వరకు పోరాటాలు ఆగవని,అప్పటి వరకు సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాడారి సునీల్,సీపీఐ మండల కార్యదర్శి పూసాల రమేష్,పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, మండల సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్,ప్లంబింగ్ యూనియన్ ప్రెసిడెంట్ చంద్రగిరి ఉదయ్,ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట ప్రగతి ప్రణాళిక

## - మే 4 నుంచి రైతు వేదికల్లో వ్యవసాయ మేళాలు

## -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




పెద్దపల్లి,మే01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మే 4 నుంచి 9 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.పెద్దపల్లి నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ వేణు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మే 4న రాష్ట్రవ్యాప్తంగా 2600 రైతు వేదికల్లో మట్టి పరీక్షలు, ఎరువుల వినియోగం,సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.మే 5న ఆయిల్ పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, మక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యమని,ఇందుకు రూ.25 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతులకు నగదు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సి.ఎస్. రామకృష్ణరావు మాట్లాడుతూ మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన కార్యక్రమాలు,మే 4 నుంచి డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహించి దరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించాలని స్పష్టం చేశారు.అలాగే 2027 జనగణన హౌస్ లిస్టింగ్ స్వీయ గణనపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు.

# రైతు నాయకుల కేసులు వెంటనే ఎత్తివేయాలి




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 01 (ప్రజాకలం) మొక్కజొన్న కోనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం దాదాపు పదివేల మంది రైతులు రోడ్డు ఎక్కి పోరాటం చేస్తే తెరాస ప్రభుత్వం మాత్రం పదివేల మంది రైతులలో 30 మంది రైతు నాయకులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలని పలువురు రైతు నాయకులు కోరారు. దాదాపు 30 మంది రైతులు గత ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పండించిన పంటకు మద్దతు ధరల కోసం రోడ్డెక్కిన అన్నదాతపై అక్రమ కేసులు బనాయించి మానసికక్షోభ గురి చేసిందని తెలిపారు. పంటలు కొనుగోళ్లు చేతకాక రైతులను ఇబ్బందిపెట్టి కోర్టుల చుట్టూ తిప్పడం మాత్రం చేతనైందన్నారు. ఈ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి రైతు నాయకులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పన్నాల తిరుపతిరెడ్డి, మారు మురళీధర్ రెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, మామిడి నారాయణ రెడ్డి, బందెల మల్లన్న, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఏలేటి శంకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మంత్రిని సన్మానించిన మెట్ పల్లి 7 వార్డు ఇంచార్జ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 01 (ప్రజాకలం) మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లు మంజూరీ చేసినందుకు శుక్రవారం జగిత్యాలకు వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ ను, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మెట్ పల్లి పట్టణం 7వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ సన్మానించారు.




మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల మంజూరు కి కృషి చేసినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ లో

# ఘనంగా మే డే వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 01 (ప్రజాకలం) వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మెట్ పల్లి హమాలి సంఘం ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ మేడే పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కార్యాలయ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి హమారీ సంఘ నాయకులు పాల్గొన్నారు. మేడే పండుగ జెండా ఆవిష్కరణ హమాలి సంఘ అధ్యక్షులు కాశిపాక శంకర్ మే డే జెండా ఎగరవేశారు. అనంతరం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా కూన గోవర్ధన్ మాట్లాడుతూ మే డే కార్మికుల ఐక్యత ఏకంగా ఉండాలని కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. హమాలీ, జాడు, దడువాయిలకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం, వైద్య సౌకర్యము, ప్రమాద ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఇవి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు కాళ్ళ కిషోర్, హమాలి సంఘం అధ్యక్షులు కాశీపాక శంకర్, జాడు సంఘం అధ్యక్షులు ఆకుల ఐలవ్వ, ఏఐటిసి అధ్యక్షులు ఉస్మాన్ ఏషావేణి గణేశ్, జక్కం బుబన్న, జిట్టవేణి ఎల్లయ్య, గణపురం సంతోశ్, జిల్లా రాజయ్య, సమ్మయ్య, పెద్ద గుండ నరసయ్య, లక్ష్మణ్, కడప గౌరు, రేణువ్వ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



నిర్మల్ మే 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

లబ్ధిదారులు, తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా దిలవార్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో మౌనిక అనే లబ్ధిదారురాలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తిచేసిన ఇంటి నిర్మాణ పనుల వివరాలు, అయిన ఖర్చు, ప్రభుత్వ మంజూరు చేసిన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చివరి దశగా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసుకోవాలన్నారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటి నిర్మాణాలు నాణ్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత యాప్ లో ఆయా దశల్లో ఇంటి నిర్మాణాల ఫోటోలు నమోదు చేసి, లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే ఆయా పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ చైతన్య, హౌసింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## తాపి మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



నందిగామ:మే 01 (ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ మండల కేంద్రంలో మేడే ను పురస్కరించుకొని నందిగామ మండల శివజ్యోతి తాపి మేస్త్రి సంఘం అధ్యక్షుడు తులసిరామ్ నాయక్ మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నామని,కార్మికులు అపోహలు విడనాడి కలసి కట్టుగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,నాయకులు జిల్లెల బాల్ రెడ్డి, కొమ్ము వెంకటయ్య,పిట్టల రాములు,తాపి మేస్త్రి సంఘం ఉపాధ్యక్షుడుహౌకృపానందం, ప్రధాన కార్యదర్శి అర్జున్,సహాయ కార్యదర్శి నర్సింహ రావు,కోశాధికారిహౌసుధాకర్ తదితరులు పాల్గొన్నారు తాపీ మేస్త్రీల సంఘం మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యమే లక్ష్యం

## -బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్



పెద్దపల్లి,మే 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచినా,పాలకులు మారినా అణగారిన వర్గాల తలరాతలు మారలేదని బహుజన సమాజ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ విమర్శించారు. పార్లమెంట్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్,వరంగల్ జోన్ -2 ఛీఫ్ జోనల్ ఇంచార్జ్ దాగిళ్ళ దయానంద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్,టీడీపీ పాలించినా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్,ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దళితులు,బహుజనుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగినట్లుగానే నేటికీ దళితులపై దాడులు,అత్యాచారాలు కొనసాగుతున్నాయని,దీనికి బహుజనులు పాలితులుగా ఉండటవే కారణమని పేర్కొన్నారు. బహుజనుల కష్టాలు తీరాలంటే రాజ్యాధికారం సాధించడం తప్ప మరో మార్గం లేదని,ఆ దిశగా కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్‌లో కాన్షీరామ్ అంబేద్కర్ ఆశయాలతో పేద ప్రజలకు ఓటు హక్కు విలువను ఎలాగైతే చాటిచెప్పారో, తెలంగాణలోనూ అదే ఒరవడిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో అగ్రవర్ణాల ధనబలాన్ని ఎదుర్కోవడానికి బహుజనుల వద్ద బలమైన సిద్ధాంతం,ఓటు బలం ఉన్నాయని గుర్తు చేస్తూ,తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ధనం కంటే ప్రజల ఆకాంక్ష గెలిచిందో,రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమం కూడా అలాగే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే 2028 ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ జెండా ఎగురవేసి,బహుజన రాజ్యాన్ని స్థాపించడమే తమ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్. కార్యదర్శి నక్క తిరుపతి కోశాధికారి పులిపాక బొంద్యాలు మహిళా కన్వీనర్ అనిత,పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి సిపెల్లి కొమురయ్య,అధ్యక్షులు బొంకురి దుర్గయ్య,ఉపాధ్యక్షులు భూమయ్య, కోశాధికారి మల్లారపు రవి. పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,నియోజకవర్గ స్థాయి బీఎస్పీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ కార్మిక దినోత్సవం "మేడే" పోరాట స్ఫూర్తితో...

# లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమిద్దాం!



నిర్మల్ మే 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ లోని ఇందిరా నగర్‌లో సీఐటీయూ కార్యాలయం వద్ద అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ, 2026 మే 1న జరుగుతున్న 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు, శ్రామిక ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మేడేను కేవలం పండుగలా కాకుండా పోరాట దినంగా జరుపుకోవాలని, కార్మిక వర్గ ఐక్యతను బలోపేతం చేస్తూ దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

మేడే అంతర్జాతీయ కార్మిక ఐక్యతకు ప్రతీక అని, కార్మిక వర్గ పోరాటాల ఫలితంగానే 8 గంటల పనిదినం సాధ్యమైందని పేర్కొన్నారు. 1886 మే 1న అమెరికాలోని చికాగోలో జరిగిన సమ్మె, అనంతరం జరిగిన హే మార్కెట్ ఘటనలో కార్మికులు ప్రాణత్యాగాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ పోరాటాల స్ఫూర్తితోనే మే 1ను అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నదని, ఇది కార్మిక హక్కులపై దాడి అని విమర్శించారు. శతాబ్ద కాలం పోరాటాల ద్వారా సాధించిన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన సిబ్బంది, గ్రామపంచాయితీ, మున్సిపల్, విద్యుత్, వైద్య, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, భవన నిర్మాణం, హమాలీ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి శైలేజ, పట్టణ అధ్యక్షులు సాధన, రామ, మెడికల్ రిప్స్ యూనియన్ అధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి రాజశేఖర్, నాయకులు శ్రవణ్, సాయినాందన్, మధు, శ్రీధర్, శ్రీనాద్, నితిన్, భవన నిర్మాణ కార్మిక సంఘం అతీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశంలో పాల్గొన్న చంద్రశేఖర్ రావు



గొల్లపల్లి మే 01 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం ఛందోలి గ్రామంలో దొనకొండ లక్ష్మీ రాజయ్య దంపతుల ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్,సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మిగతా వారు కూడా తొందర ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల పావని దస్తగిరి, ఉప సర్పంచ్ దొనకొండ గంగాధర్, శ్రీ నారాయణ, చింతశీ అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అచ్చ రజిత, చింతల రమేష్, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిష్టంపేట రమేశ్ రెడ్డి, నల్ల నరసింహ రెడ్డి, పొన్నం రఘుపతి, తోకల రమేష్, శ్రీనివాస్, కృష్ణ, నరసయ్య, చందు, నగేష్, మహేందర్, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు....

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



రుద్రంగి, మే 01,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని విప్ పేర్కొన్నారు.

అచ్చయ్య కుంట చేరవును సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం కేంద్రంలోని అచ్చయ్య కుంటలోకి ఎల్లంపల్లి నీరు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో విడుదల కాగా శుక్రవారం రైతులతో కలిసి అచ్చయ్య కుంట ను ప్రభుత్వ విప్ సందర్శించారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ




మల్లాపూర్ మే 01 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలం కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ బద్దం హరీష్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలేటి మహేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం సరిత కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కూలీల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి రాజేందర్, బెజ్జరపు సంతోష్, అందే గంగారాం, కాటిపెల్లి ప్రవళిక రాజేందర్, పొలస లక్ష్మి బ్రహ్మయ్య, సుతారి శారద, తదితరులు పాల్గొన్నారు.

### బాల భరోసా కార్యక్రమం ద్వారా చిన్నారుల

## అనారోగ్య సమస్యలకు పరిష్కారం

నిర్మల్ ,శుభే 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): శారీరక ఎదుగుదల ఉన్న చిన్నారుల అనారోగ్య సమస్యల పరిష్కారం కోసం బాల భరోసా కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో, "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బాల భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎదుగుదల నెమ్మదిగా ఉన్న చిన్నారుల ఆరోగ్య ఉన్నతికి బాల భరోసా కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ బాల భరోసా కార్యక్రమంలో భాగంగా అంగన్వాడిలలో చేరిన విద్యార్థుల్లో ఎదుగుదల లోపాలు గుర్తించిన వారిని బాల భరోసా కేంద్రాల్లో చేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ వారికి అవసరమైన ప్రత్యేక వైద్య సేవలు అందించడం ద్వారా వారికి స్వాంతన కలుగుతుందన్నారు. అలాగే, ఒకవేళ ప్రత్యేక ఉత్తమ వైద్య సేవలు అవసరమైతే వారికి, పై ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు, ఎదుగుదల లోపాలు తొందరగా గుర్తించగలిగితే త్వరితగతిన ఆరోగ్యవంతులుగా అవ్వగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి వినూత్న, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ఎంఓ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాల పునర్దన కోసం మే డే స్ఫూర్తితో పోరాటాలు

### మోదీ హయాంలో కొనసాగుతున్న కార్మిక నిర్బంధకాలం - సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

### మతం పేరుతో కార్మికులను విభజించి హక్కులను కాజేస్తున్న మోదీ

### సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి - సిఐటియు, సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, మే 01:

కేంద్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టాక కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను మోదీ కాలరాశారని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాల పునర్దన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏ జె రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం 140 వ మే డే ఉత్సవాలను పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక చందర్రావు భవనంలో సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన కార్మిక సదస్సులో ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. మేడే 140 సంవత్సరాల చరిత్రలో ఇంత నిర్బంధం ఎప్పుడు ఎవరు చూసి ఉండరని అన్నారు. చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికులు స్వేచ్ఛగా కార్మిక దినోత్సవం కూడా చేసుకోకుండా మోడీ నిరంకుశంగా అడ్డుపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పయనిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి కార్మికులతో 12 గంటల ఎట్టి చాకిరి చేపిస్తున్నారని అన్నారు. చికాగో నగరంలో ఎనిమిది గంటల పని కోసం కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నారని వారి స్ఫూర్తితోనే మేడే ఆనాడు ప్రారంభమైందని గుర్తు చేశారు. మరోసారి మే డే స్ఫూర్తితో నిరంకుశ మోడీ సర్కార్ కి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**మతం పేరుతో కార్మికులను విభజించి హక్కులను కాజేస్తున్న మోదీ**

**సిఐటియు సీనియర్ నాయకులు ఏం బి నర్సారెడ్డి**

కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించకుండా మతం మత్తు జల్లి కార్మికులను మతం పేరుతో విభజించి కార్మికుల హక్కులను మోది కాజేస్తున్నారని నర్సారెడ్డి ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తుల కోసమే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని నీ తీసుకువచ్చారని ఆరోపించారు. కార్మిక సమస్యలపై ప్రశ్నించేందుకు యూనియన్ లేకుండా చేసి శ్రమ దోపిడీకి మోడీ పాల్పడుతున్నారని అన్నారు. మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వత్తాసుపలకటం దుర్మార్గమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మోడీ తీసుకు వచ్చిన కోడ్లను అత్యంత వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. హక్కులను కోల్పోతే కార్మిక తిరుగుబాటు తప్పదని ఆ తిరుగుబాటులో మోడీతో పాటు ఆయనకు భజన పలుకుతున్న అన్ని బూర్జువ పార్టీలు కార్మిక ఆగ్రహానికి గురి అవ్వటం ఖాయమని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు గడ్డం స్వామి కొలగాని రమేష్ నకిరేకంటినాగరాజు పారెల్లి సంతోష్ కుమార్ డి రామకృష్ణ లక్ష్మణ్ చంద్ర లీల శివకుమారి తదితరులుపాల్గొన్నారు. మే డే సందర్భంగా పట్టణంలోని అన్ని కార్మిక కూడళ్ల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలను నిర్వహించారు ఆటో కార్మికులు పళ్ళ వర్తక సంఘం నాయకులు షాప్ ఎంప్లాయిస్ చిన్నుపాటి లారీ ట్రాన్స్పోర్ట్ కార్మికులు ఇండస్ట్రియల్ కార్మికులు ముఠా సంగాల కార్యకర్తలు మేడే ర్యాలీలో భారీగా పాల్గొన్నారు.

సిపిఐఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు.......!

సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే రాజుపేట లో జెండా ఆవిష్కరణ జరగగా అనంతరం ఎంపీ కాలనీ అశోక్ నగర్ కాలనీ కొత్త కాలనీ అయ్యప్ప కాలనీ భూపతి రావు కాలనీ ముదిరాజ్ వీధి రామాలయం సెంటర్ సుభాష్ నగర్ తదితర ప్రాంతాలలో సిపిఐ ఎం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ అన్ని కార్మిక వాడలలో మేడే ఉత్సవాలను సిపిఎం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాలలో ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు బాగుంటేనే దేశం బాగుంటుందని కార్మికుల శ్రమతోనే దేశ పునాదులు నిర్మించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి కుంజా శ్రీను ఉస్తెల జ్యోతి జీవనజ్యోతి ధనకొండ రాఘవయ్య చుక్క మాధవరావు ఎస్ అజయ్ కుమార్ చాట్ల శ్రీనివాసరావు భూపేంద్ర అంబోజీరత్నం కనక శ్రీ శాఖ కార్యదర్శిలు గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ వేణు ధనమ్మ సీత సున్నం ప్రవీణ్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి:

నిర్మల్ మే01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.



శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వేసవికాలం త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అందిస్తున్న త్రాగునీటి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎక్కడైనా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురైతే, అధికారులు వెంటనే స్పందించి, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడైనా తాగునీటి సరఫరా పైపులు లీకేజీలు, మరమ్మత్తులు ఉంటే రిపేర్లు చేపట్టాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో త్రాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, డిపిఓ శ్రీనివాస్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బామిని తండాలో నీటి కష్టాలు తీర్చిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



తానూర్, మే 01(ప్రజా కలం):

మండలంలోని బామిని తండాలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి పరిష్కరించారు, నెల రోజుల క్రితం ఆయన గ్రామాన్ని సందర్శించినప్పుడు ప్రజలు తమ సమస్యను వివరించారు, తక్షణమే స్పందించిన ఆయన, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి బోరు మంజూరు చేయించారు, ఇందుకు సంబంధించిన లక్ష రూపాయల ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం గ్రామస్తులకు అందజేశారు, సమస్యను పరిష్కరించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క మరియు విఠల్ రెడ్డిలకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రమాదం లో గాయపడిన బీఆర్ఎస్ నేత కు మాజీ ఎంపీ నామ పరామర్శ.

ఖమ్మం మే 01(ప్రజా కలం న్యూస్ ) జిల్లా ప్రజల కోసమైనా, తనను నమ్ముకున్న వారి కోసమైన ఎప్పుడు ముందు వుండే బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీలో ఒక నాయకుడు గాని కార్యకర్త



గాని ఆపద వస్తే ఏ విధంగా స్పందిస్తారో అనే విషయం ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. బీఆర్ఎస్ నాయకులు, తల్లాడ మండలం ముద్దనూరు వాస్తవ్యులు అంబేద్కర్ ఇటీవల బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ నామ శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఐసీయూలో ఉన్న అంబేద్కర్‌ను పరామర్శించారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకొని వైద్యులతో మాట్లాడారు. అంబేద్కర్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ తోట లక్ష్మణ్‌కు సూచించారు. అవసరమైతే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంబేద్కర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. నామ వెంట నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, చుంచు విజయ్, యువజన నాయకుడు షారుఖ్ తదితరులు ఉన్నారు.

## చౌటపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కందాళ ఉపేందర్ రెడ్డి ఘన సన్మానం!

పాలేరు మే 01(ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండలం పరిధిలోని శుక్రవారం చౌటపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి, ధ్వజస్తంభ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తి మార్గంలో నడుస్తూ, సేవా దృక్పథంతో మంచి మనసుతో దైవదర్శనం పొందిన ఆయన, గ్రామ అభివృద్ధి, ఆలయ నిర్మాణానికి అందించిన అమూల్య సహాయాలకు ప్రతి స్థానికుడినీ తోడ్పడమని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని, ఐక్యతను పెంచింది. కార్యక్రమంలో కూసుమంచి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు భక్తిభావంతో పాల్గొన్నారు. ఈ ఆలయం గ్రామ భవిష్యత్తుకు మైలురాయిగా నిలిచేలా అందరూ కలిసి సహకరించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.



# నేడు బోదులబండ.. ఎల్లుండి కూసుమంచి, బచ్చోడు వేదికలుగా 'ప్రజా దర్బార్'

- నేలకొండపల్లి మండలం బోదులబండలో రేపు మధ్యాహ్నం 2:30కు..
- ఎల్లుండి ఉదయం 8 గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో... మధ్యాహ్నం 2:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో



పాలేరు మే 01(ప్రజా కలం న్యూస్ )

పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేర్చే లక్ష్యంతో తెలంగాణ, రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాలు శనివారం (రేపు) మధ్యాహ్నం 02:30 గంటలకు నేలకొండపల్లి మండలం బోదులబండ క్లస్టర్ పరిధిలోని ప్రజా దర్బార్ బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. బోదులబండ, మోటాపురం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా, పైనంపల్లి, చెన్నారం, కోరట్లగూడెం, మంగ్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రపురం, కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామాల ప్రజలు హాజరు కావొచ్చు.

ఆదివారం (ఎల్లుండి): కూసుమంచి మండలం కూసుమంచి క్లస్టర్ పరిధిలో ఉదయం 08:00 గంటల నుంచి కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. కూసుమంచి, ఈశ్వరమాదారం, రాజుపేట బజార్, రాజుపేట, గోరిలాపాడు తండా, అజ్మీరా హీరామన్ తండా, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, పెరికసింగారం, మల్లేపల్లి, గట్టుసింగారం, జుజ్జులరావుపేట, మల్లాయిగూడెం, లింగారంతండా, గంగబండ తండా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావొచ్చు. అదే రోజు మధ్యాహ్నం 02:30 గంటలకు బచ్చోడు క్లస్టర్ పరిధిలో బచ్చోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. బచ్చోడు, బచ్చోడు తండా, బీరోలు, ఏలువారి గూడెం, పైనంపల్లి, రాజారం, సోలిపురం, మంగలి బండ తండా, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ఏనుకుంటతండా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావొచ్చు.

చెంతకే యంత్రాంగం.. వేదికపైనే పరిష్కారం

ఈ సదస్సులలో ప్రధానంగా భూ సమస్యలు , ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, పింఛన్లు వంటి అంశాలపై ప్రజల నుంచి విన్నపాలను స్వీకరిస్తారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండాలని, అర్హులైన బాధితులకు తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సంబంధిత 39 గ్రామాల ప్రజలు తమ సమస్యల దరఖాస్తులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి - మద్దతు ధరతో 2-3 రోజుల్లో కొనుగోలు పూర్తి**

**మద్దులపల్లి, నాగులవంచ, మధిర మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



పాలేరు మే 01(ప్రజా కలం న్యూస్ )

మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2-3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి లో ఘనంగా కార్మిక ధినోత్సవం వేడుకలు

- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు

( వరంగల్/ పర్వతగిరి ) మే 01, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రంలో కార్మిక సంఘాలు (హమాలి సంఘం, భవన నిర్మాణ సంఘం, ఆటో యూనియన్) అధ్వర్యంలో నిర్వహించిన కార్మిక ధినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మాట్లాడుతు ప్రపంచానికి వెన్నెముకగా నిలిచిన శ్రామిక లోకానికి, కార్మికుల సోదరులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) శుభాకాంక్షలు. ప్రతి సంవత్సరం మే 01వ తేదీన జరుపుకుంటాము. నేడు మనం అనుభవిస్తున్న 8 గంటల పని విధానం, సౌకర్యవంతమైన పని వాతావరణం, ఇతర హక్కుల వెనుక ఎంతోమంది కార్మికుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతు. 1886లో అమెరికాలోని షికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల కోసం, ముఖ్యంగా 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వినోదం అనే నినాదంతో చేసిన చారిత్రక పోరాటం మే డే ఆవిర్భావానికి కారణమైంది. ఆ పోరాటంలో ఎంతోమంది కార్మికులు ప్రాణాలర్పించారు. వారి త్యాగాల ఫలితమే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు దక్కిన గుర్తింపు. ఒక దేశ అభివృద్ధిలో, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అనితర సాధ్యం. భవనాలు నిర్మించే శ్రామికుల నుండి, దేశానికి అన్నం పెట్టే రైతు, రోడ్లు శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులు, పరిశ్రమల్లో పనిచేసేవారు, ఇలా ప్రతి ఒక్కరి చెమట చుక్కల



వల్లే నేడు మన నాగరికత ఇంతలా అభివృద్ధి చెందింది. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయకత్వంలో, ప్రజా నాయకుడు ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు సారధ్యంలో కార్మికులకు సామాజిక భద్రత, తగిన వేతనం, వారి ఆరోగ్యానికి, కుటుంబ భద్రతకు భరోసా కల్పించడం, కార్మికుల సంక్షేమానికి మరింత కృషి చెస్తమన్నారు. సర్పంచ్ చిదురు శంకర్ మాట్లాడుతు ఈ మే డే సందర్భంగా, కార్మికులందరూ తమ హక్కుల పట్ల చైతన్యవంతులు కావాలని, అలాగే సంఘీభావంతో ముందుకు సాగాలని కోరుకున్నారు. శ్రామికుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కినప్పుడే, దేశం నిజమైన అభివృద్ధిని సాధిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుసం రామచందర్, ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత రమేష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు చనమాల నరసయ్య, సీనియర్ నాయకులు వర్ధినేని పాపారావు, నరెడ్ల సూరయ్య, గడ్డం బాబు, చింతపట్ల అజయ్ కార్మిక సంఘం నాయకులు జిల్లా ధర్మయ్య, రావుల రాజు, గొల్ల వీరస్వామి, కార్మికులు తధితరులు పాల్గొన్నారు.

## తానూర్‌లో పట్టపగలే తెగబడ్డ దొంగలు: బంగారం, నగదు అపహరణ!



తానూర్, మే 1(ప్రజా కలం): నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలో పట్టపగలే భారీ చోరీ జరిగింది, గుర్తు తెలియని దొంగలు ఒక ఇంట్లోకి చొరబడి బంగారం, వెండి ఆభరణాలతో పాటు పెద్ద మొత్తంలో నగదును ఎత్తుకెళ్లారు,ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సంఘటన వివరాలిలా ఉన్నాయి..బాధితురాలు బండారే సునీత తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మహారాష్ట్రలోని ఉమ్రి గ్రామంలో జరుగుతున్న బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు, దీన్ని అదనుగా భావించిన దొంగలు, మిట్టమధ్యాహ్నం సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు,బీరువాలో భద్రపరిచిన 4 మాసాల బంగారం, 6 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ,1,25,000 నగదును అపహరించుకుపోయారు, తిరిగి ఇంటికి చేరుకున్న బాధితులు, తాళం పగులగొట్టి ఉండటం చూసి షాక్‌కు గురయ్యారు,లోపల సామాగ్రి చిందరవందరగా పడి ఉండటం, నగదు, నగలు మాయమవ్వడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

రంగంలోకి క్లూస్ టీమ్ : సమాచారం అందుకున్న తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు, అనంతరం క్లూస్ టీమ్‌ను రప్పించి, వేలిముద్రలు మరియు ఇతర ఆధారాలను సేకరించారు, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు, త్వరలోనే నిందితులను పట్టుకుని బాధితులకు న్యాయం చేస్తామని ఎస్ఐ భరోసా ఇచ్చారు.

గ్రామస్తుల ఆందోళన:మండల కేంద్రంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు, పోలీసులు రాత్రి గస్తీ పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇచ్చిన ప్రతి హామీలు నిలబెట్టుకుంటున్న సర్పంచ్

- ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ.
- సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ సేవ స్ఫూర్తి కి ప్రశంసలు



తల్లాడ,మే1( ప్రజా కలం న్యూస్ ):మానవసేవే మాధవసేవ అనే మాటకు సార్థకం సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ, ఇందుకు ఉదాహరణగా చెప్పాలి అంటే గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ,గ్రామాన్ని ప్రప్రదంగా నిలుపుతూ ఉన్నారు. మండల పరిధిలోని గొల్లగూడెం కృష్ణాపురం,గ్రామపంచాయతీ చెందిన సర్పంచ్ మరొకసారి తన సేవ దృక్పథం విశేషణంగా నిలిచింది. వేసవి తీవ్ర దృష్ట్యా వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకుగాను సుమారుగా 200 నుండి 300 మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.కూలీలకు ఎటువంటి అనారోగ్యాలకు కాకుండా కావలసిన పలు సౌకర్యాలను కూడా చేపడుతున్నారు. ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కోడూరు ఉమాదేవి వీర కృష్ణను గ్రామ ప్రజలు, మండల ప్రజలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బీసీ సెల్ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ, గ్రామ సెక్రెటరీ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, ఇలా సాగరపు వెంకటేశ్వర్లు, బొడ్డు శ్రీను, గొల్లమందల సింహాద్రి, కోడూరు సత్యనారాయణ, గుండ్ల బాలకృష్ణ, ఇసనపెల్లి వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి తిరుపతిరావు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట దగ్ధమైన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటాం

**పంట వచ్చే సమయం లో ఈ ఘటన జరగడం దురదృష్టకరం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించినందుకు ధన్యవాదములు**

**దగ్ధమైన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

నిర్మల్, మే 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): విద్యుత్ షాక్ తో, అగ్ని ప్రమాదాలతో మొక్కజొన్న పంట పూర్తిస్థాయిలో దగ్ధమైన రైతాంగానికి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వెల్లడించారు. శుక్రవారం కుబీర్ మండలంలోని పార్డి (కె )గ్రామంలో 14 మంది రైతులకు చెందిన 21 ఎకరాల మొక్కజొన్న పంట విద్యుత్ షాక్ తో కాలి బూడిద కావడంతో పంటను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పంట చేతికి అంది వచ్చే సమయంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని, ఎకరానికి 80 వేల వరకు రైతుకు నష్టం జరిగిందని, రెవెన్యూ వ్యవసాయ అధికారులు పంట నష్ట విషయమై ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు తానున్నానని భరోసా కల్పించిఓదార్చారు. ఈ ఘటన పట్ల స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం పట్ల ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతుకు ఇలా జరిగితేజ ఆ బాధ ఏంటో రైతు బిడ్డగా నాకు తెలుసాన్నారు. ఈసారి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి కావడం జరిగిందని, అధికారులు నష్టాన్ని అంచనా వేసి, తనకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిందిగా కోరారు. రైతులు నష్టపోయిన విషయాన్ని మరో మారు ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రి కి వివరిస్తానని చెప్పారు. ఆయన వెంట అధికారులు, స్థానిక నాయకులు, బాధిత రైతులు ఉన్నారు.



## కార్మిక హక్కుల పోరాటం మే డే

- వల్లెంకుంటలో ఘనంగా మే డే వేడుకలు
- పాల్గొన్న సర్పంచ్ కొండ రాజమ్మ




మల్హర్, మే 01 ప్రజాకలం ప్రతినిధి : "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే నినాదం కేవలం ఒక పిలుపు మాత్రమే కాదు, అది శతాబ్దాల దోపిడీని ఎదిరించిన సమున్నత చైతన్యమని కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ పేర్కొన్నారు. మే డే సందర్భంగా మండలంలోని వల్లెంకుంట గ్రామంలో కార్మిక దినోత్సవ వేడుకలను కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లెంకుంట సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి పాల్గొని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం ప్రాణాలర్పించిన కార్మికుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని గుర్తుచేశారు. భవణ నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పసుల పోశయ్య మాట్లాడుతూ కార్మికుడి శ్రమ దేశ నిర్మాణానికి పునాది అని, సమాజ గమనానికి చోదక శక్తి అని అన్నారు. అయితే, నేటికీ చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని, క్షేత్రస్థాయిలో కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాల్సిన అవసరం ఉందని ఆకాంక్షించారు. హక్కుల గురించి కేవలం ప్రసంగాలు, వాగ్దానాలు మాత్రమే కాకుండా, వాటి అమలు కోసం శ్రమిక వర్గం నిరంతరం చైతన్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం, గ్రామంలోని కార్మికులను సర్పంచ్‌లు బొమ్మ రజిత రమేష్ రెడ్డి, కొండ రాజమ్మలు శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి టి ఎఫ్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయితు బాపు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు శనిగరం సారయ్య మండల అధ్యక్షులు పసుల పోచయ్య, హమాలి సంఘం గ్రామ అధ్యక్షులు వేల్పుల లచ్చయ్య, మారపాక వెంకటి, మాల మహానాడు గ్రామ అధ్యక్షులు వేల్పుల రవి, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మారపాక వినయ్, పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మల్హర్, మే 01 ప్రజాకలం ప్రతినిధి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం మల్లారం గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మేకల రాజయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా రాజు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగన్నపేట మురళి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేవెల్లి లింగయ్య, నాయకులు నేరేడుకోమ్మ రాజేశ్వరరావు, ముంజం శంకర్, బలరాం నాయక్, పేరాల సంపత్ రావు, నక్కబొందయ్య పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు అకోజు శ్రీనివాస్, హాట్కర్ వెంటేష్, సోషల్ మీడియా కన్వీనర్ లింగన్నపేట శేఖర్ మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడిచర్ల ఓసీపీలో ఘనంగా 'మేడే' వేడుకలు



మల్హర్, మే 01 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలోని తాడిచర్ల ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (ఓసీపీ)లో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మేడే) వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసీపీ ఆవరణలో ఎర్రని టి షర్ట్స్ ధరించి కార్మిక దినోత్సవం జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళు లర్పించారు. విధుల్లో ఉన్న కార్మికులందరూ కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి కార్మికులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు...

మల్హర్, మే 1 ప్రజాకలం ప్రతినిధి... మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో పర్శవేన సరిత-మల్లేష్ దంపతుల కుమార్తె శృతి, రాజేందర్ ల వివాహ వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ సర్పంచ్ ఎనగంటి నాగేశ్వర రావు, నార రమేష్, బండారి సమ్మయ్య, మందపల్లి శ్రీధర్, జక్కుల లక్ష్మయ్య, బాలాజీ, సుధాకర్, సతీష్, బాపు, బండ రాజు, కోట సురేష్, నారా సమ్మయ్య, తిప్పర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.



# కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ - నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు

### టామ్‌కామ్, ఏటీసీ సేవలను వినియోగించాలి - కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఖమ్మం, మే 01(ప్రజా కలం న్యూస్ )

కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని, పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు. ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, "పని దైవం" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు. కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని, అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్



ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు. అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమీషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియా తీర్పే ఫైనలా..?

### అన్‌ఫాలోలే రాజకీయ భవిష్యత్తుకు సంకేతమా..? - రాఘవ్ చద్దాకి కొత్త పరీక్ష

### పార్టీ మారిన కొన్ని గంటల్లోనే ఇన్‌స్టాలో 10 లక్షలకు పైగా అన్ ఫాలో...చెడ్డ రాజకీయాలు..!

### ఫేక్ ఫాలోవర్లను క్రియేట్ చేసే ప్రయత్నాలు



న్యూఢిల్లీ : దేశ రాజకీయాల్లో యువ నాయకత్వానికి ప్రతీకగా ఎదిగిన రాఘవ చద్దా తాజా పరిణామాలతో మరోసారి చర్చల్లో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరిన కొద్ది గంటల్లోనే సోషల్ మీడియా (ఇన్‌స్టాగ్రామ్) 10 లక్షలకుపైగా ఫాలోవర్స్ అన్‌ఫాలో చేయడంపై రాజకీయంగా చర్చనీయాంశమైంది. దీనిని కేవలం డిజిటల్ పరిణామంగా గాక ప్రజాభిప్రాయంలో వచ్చిన ప్రతిస్పందనగా భావించాల్సిన పరిస్థితి. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రజా అనుసంధానానికి నాయకులకు ప్రధాన వేదికగా మారిన నేపథ్యంలో, ఈ తరహా భారీ అన్‌ఫాలోలు విశ్వాసంలో వచ్చిన చీలికను స్పష్టంగా చూపిస్తున్నాయి. చద్దా ఎదుగుదలకు యువతే ప్రధాన బలం. పార్లమెంటరీ చర్చల్లో చురుకుదనం, మీడియా కమ్యూనికేషన్ నైపుణ్యం, పట్టణ యువతతో సాన్నిహిత్యం వంటి అంశాలు అతనికి ప్రత్యేక గుర్తింపునిచ్చాయి. అలాంటి నాయకుడిపై ఒక్కసారిగా డిజిటల్ వ్యతిరేకత వెల్లువెత్తడం, యువత రాజకీయ ఆలోచనల్లో వస్తున్న మార్పుకు సంకేతంగా చూడాలి. పార్టీ మార్పు రాజకీయాల్లో సాధారణమే అయినప్పటికీ, సిద్ధాంతపరమైన స్పష్టత లేకుండా జరిగితే అది అవకాశవాదంగా ముద్రపడే ప్రమాదం ఉంది. ఈ సందర్భంలో అన్‌ఫాలోల సంఖ్య, యువతలో పెరుగుతున్న విలువాధారిత రాజకీయ అవగాహనను ప్రతిబింబిస్తోంది. రాజకీయ నమ్మకానికి తక్షణ కొలమానంగా సోషల్ మీడియా .. సోషల్ మీడియా ఇప్పుడు కేవలం ప్రచార సాధనం కాదు, అది రాజకీయ నమ్మకానికి తక్షణ కొలమానం. ఎన్నికల ముందు సర్వేలు, జనసభలు ఎంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయో, ఇప్పుడు డిజిటల్ స్పందన కూడా అంతే ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా పట్టణ, మధ్యతరగతి, చదువుకున్న యువతలో అభిప్రాయాల మార్పు వేగంగా ప్రతిఫలిస్తోంది. ఒక నాయకుడి నిర్ణయం నచ్చకపోతే వెంటనే అన్‌ఫాలో చేయడం ద్వారా అసమ్మతి వ్యక్తం చేసే సంస్కృతి బలపడుతోంది. ఇది భవిష్యత్ రాజకీయ ప్రచార శైలిని కూడా మార్చే సూచన. ప్రజా విశ్వాసంతో ముడిపడుతున్నాయి? జాతీయ రాజకీయాల దృష్టిలో ఈ పరిణామం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. పార్టీ మార్పులు ఇప్పటి వరకు వ్యూహాత్మకంగా మాత్రమే పరిగణించబడ్డాయి. కానీ ఇప్పుడు అవి ప్రజా విశ్వాసంతో ముడిపడుతున్నాయి. ఒకవైపు పాత మద్దతుదారులు దూరమవడం, మరోవైపు కొత్త పార్టీలో పూర్తి స్థాయి ఆమోదం ఆలస్యమవడం రెండు పడవల మధ్య పరిస్థితిని సృష్టించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పంజాబ్ వంటి ప్రాంతాల్లో చద్దా వ్యక్తిగత ఇమేజ్ దెబ్బతింటే, అది స్థానిక రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే సోషల్ మీడియా ప్రతిస్పందనలను పూర్తిగా తుది తీర్పుగా పరిగణించడం సరైంది కాదు. రాజకీయాల్లో సంస్థాగత బలం, కేడర్ మద్దతు, నాయకత్వానికి దగ్గరదనం, వ్యూహాత్మక ప్రాధాన్యత వంటి అంశాలు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తాయి. అయితే బీజేపీ వంటి జాతీయ పార్టీలో నాయకుడి స్థానం కేవలం ఫాలోవర్స్ సంఖ్యలపై ఆధారపడదు. కానీ డిజిటల్ ప్రతికూలతను నిర్లక్ష్యం చేయడం కూడా ప్రమాదకరం. విశ్వాసం కోల్పోవడం క్షణాల్లోనే.. నిలబెట్టుకోవడమే కష్టం...ఏది ఏమైనప్పటికీ ప్రజల విశ్వాసం సంపాదించడం కష్టం, కోల్పోవడం మాత్రం క్షణాల్లో జరుగుతుందన్న విషయాన్ని తాజాగా ఇన్‌స్టాగ్రామ్ లో చద్దా అన్‌ఫాలోల ఘటన ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. డిజిటల్ యుగంలో నాయకులు తీసుకునే ప్రతి నిర్ణయం వెంటనే ప్రజా పరిశీలనకు లోనవుతోందని తెలియజేసింది. కాబట్టి స్పష్టమైన రాజకీయ ధోరణి, విలువలపైన నిలబడే ధైర్యం, ప్రజలతో నిరంతర కమ్యూనికేషన్ వంటివే భవిష్యత్ నాయకత్వానికి పునాది. చద్దా గానీ మరెవరైనా గానీ ముఖ్యంగా సోషల్ మీడియాను ప్రధాన వేదికగా చేసుకుని రాజకీయాల్లో ఎదిగే వారి ముందు ఉన్న సవాలు కూడా ఇదే. డిజిటల్ దూరాన్ని తగ్గించి, వాస్తవ రాజకీయాల్లో తన స్థిరత్వాన్ని నిరూపించగలగడం. చద్దా విషయంలో అదే జరిగితే ఈ అన్‌ఫాలోల తుఫాను తాత్కాలికమే అవుతుంది; లేకపోతే అది రాజకీయ ప్రయాణంలో దీర్ఘకాల ప్రభావం చూపే మలుపుగా మిగిలిపోతుంది. చెడ్డ రాజకీయాలు..! ఫేక్ ఫాలోవర్లను క్రియేట్ చేసే ప్రయత్నాలు.. అయితే రాఘవ్ చద్దా తన ఇన్‌స్టా లో అన్ ఫాలో అయిన వారి సంఖ్యను కొంత వరకైనా రికవర్ అయినట్లు చూపించుకుని తనకు ప్రజాధరణ తగ్గలేదని నిరూపించుకోవడం కోసం నానా తంటాలు పడుతున్నారు. ఫేక్ ఫాలోవర్లను క్రియేట్ చేస్తున్నారని తాజాగా కొందరు అతని ఫేక్ లేదా కృత్రిమంగా తయారు చేస్తున్న ఫాలోవర్ల వివరాలను వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల ద్వారా నిరూపిస్తుండడం అతని ఇమేజ్‌ను మరింత డామేజ్ చేస్తోంది.

## తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టే కార్యాచరణ వేగవంతం

హైదరాబాద్ : తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టే కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి తో పాటు నీటి పారుదల శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎంత ఎత్తున నిర్మించాలి, ఎంత ఎత్తులో నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుందని సమావేశంలో అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, కొన్ని ప్రాంతాల్లో కాల్వల నిర్మాణం కూడా జరిగింది. 71.5 కిలోమీటర్ల మేరకు కెనాల్ వర్క్ జరిగిందని అధికారులు వివరించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందని, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని సూచించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలన్నిటిని సద్వినియోగం చేసుకునేందుకు 150 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించాలని నిపుణులు సూచించారు. గతంలో జరిగిన చర్చల ప్రకారం మహారాష్ట్ర 148 మీటర్ల ఎత్తు నిర్మించేందుకు అంగీకరించిందని, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందని మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఇంజనీరింగ్ నిపుణులు సూచించారు.

## సెలెక్షన్ లిస్టు విడుదల చేయాలని ధర్నా

హైదరాబాద్ : వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఉద్యోగాలను భర్తీ చేస్తుందని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. కానీ కొంతమంది అధికారుల వైఖరి కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. హైదరాబాద్ కోఠి లోని డిఎంఈ కార్యాలయం ముందు సెలక్షన్ లిస్ట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫార్మసిస్ట్ అభ్యర్థులు చేపట్టిన ఆందోళనకు కృష్ణయ్య మద్దతు తెలిపారు. పోలీసులు కార్యాలయంలోకి అభ్యర్థులను అనుమతించకపోవడంతో , కృష్ణయ్య పోలీసులతో వాగ్వివాదానికి దిగి , అభ్యర్థులను లోపలికి తీసుకెళ్లారు. అనంతరం మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ సభ్యుడు గోపికాంత్ రెడ్డిను కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... 732 ఫార్మసిస్ట్ పోస్టులకు 24 వేల మంది అభ్యర్థులు పోటీ పడ్డారని , కానీ గత నాలుగు నెలలుగా సెలక్షన్ లిస్ట్ రాకపోవడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొందన్నారు. కోర్టు కేసుల నెపంతో సెలెక్ట్ లిస్ట్ విడుదలను జాప్యం చేస్తున్నారన్నారు.

# కాళేశ్వరంపై రేవంత్ మార్క్ యుద్ధం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన, అదే సమయంలో వివాదాస్పదమైన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం ఇప్పుడు ఒక కీలక మలుపు తిరిగింది. ప్రాజెక్టు వైఫల్యాలు, నిధుల దుర్వినియోగంపై కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త యుద్ధ తంత్రాన్ని సిద్ధం చేశారు. ఈ వ్యవహారాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ- సీబీఐ చేత దర్యాప్తు చేయించడం ద్వార అటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ ను, ఇటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఇరకాటంలో పెట్టే వ్యూహానికి రేవంత్ పదును పెట్టారు. సాధారణంగా ఇలాంటి భారీ ప్రాజెక్టులపై విచారణలు న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకుపోతుంటాయి. దీనిని ముందుగానే పసిగట్టిన రేవంత్ సర్కార్ అత్యంత చాకచక్యంగా వ్యవహరించిం ది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవద్దని హైకోర్టు తాజాగా మధ్యంతర ఆదేశాలు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పంపిన సీబీఐ సిఫారసులో ఆ కమిషన్ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడింది. దీనికి బదులుగా, గతంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన ప్రాథమిక నివేదికలను, ప్రాజెక్టులో జరిగిన నిధుల మళ్లింపు ఆరోపణలను ప్రధాన ప్రాతిపదికగా చూపారు. 9 నెలల కిందటే పంపిన ఈ సిఫారసు ద్వారా సీబీఐ రంగప్రవేశానికి ఉన్న సాంకేతిక అడ్డంకులను ప్రభుత్వం తొలగించింది. వ్యవస్థాగతమైన దర్యాప్తు ద్వారా బాధ్యులను బోనులో నిలబెట్టడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా బీఆర్ఎస్ అగ్రనేతలపై చర్యలకు ఉపక్రమిస్తే, అది రాజకీయంగా కక్షసాధింపు అనే ముద్ర పడి సానుభూతిని తెచ్చిపెట్టే అవకాశం ఉందని రేవంత్ భావిస్తున్నారు. అందుకే ఈ బంతిని కేంద్రం కోర్టులోకి విసిరారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిన ఈ కుంభకోణంపై కేంద్రమే విచారణ జరిపించాలని కోరడం ద్వారా బీజేపీ చిత్తశుద్ధిని రేవంత్ పరీక్షకు పెట్టారు. ఒకవేళ కేంద్రం సీబీఐ విచారణకు వెనుకాడుతే, "మోదీ-కేసీఆర్ ఒక్కటే" అనే ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, బీజేపీని డిఫెన్స్‌లో పడేయాలన్నది కాంగ్రెస్ వ్యూహం. సీబీఐ దర్యాప్తునకు పచ్చజెండా ఊపితే ఆ క్రెడిట్ రేవంత్ ఖాతాలోకి వెళ్తుంది. ఒకవేళ మౌనంగా ఉంటే బీఆర్ఎస్‌ను కాపాడుతున్నారన్న విమర్శలు వస్తాయి. కేవలం లేఖలతోనే సరిపెట్టకుండా, రేవంత్ రెడ్డి స్వయంగా సీబీఐ డైరెక్టర్‌ను కలవాలని లేదా మంత్రుల బృందాన్ని ఢిల్లీకి పంపాలని నిశ్చయించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ప్రాథమిక ఆధారాలను




స్వయంగా అందజేయడం ద్వారా దర్యాప్తును అనివార్యం చేయాలన్నది వారి ప్లాన్. విచారణ జరిగినా, జరగకపోయినా.. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందవచ్చని, ప్రజాధనం విషయంలో తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవచ్చని రేవంత్ సర్కార్ బలంగా నమ్ముతోంది. ఒకవేళ విచారణ ప్రారంభమై కేసీఆర్ కుటుంబం చుట్టూ ఉచ్చు బిగిస్తే, తెలంగాణ రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా పెను మార్పులు సంభవించడం ఖాయం. రేవంత్ రెడ్డి పన్నిన ఈ చక్రవ్యూహం నుండి ప్రత్యర్థులు ఎలా బయట పడతారో వేచి చూడాలి.



## 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ కార్మికుల పండగ

### ఇంద్రానగర్ శాఖ కామ్రేడ్ దేవయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలు

### బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, మే 01,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ ఇంద్రానగర్ శాఖ కామ్రేడ్ దేవయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలకు బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోచు రవీంద్ర చారి ముఖ్య అతిథిగా విచ్చేసి మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికుల రక్తం చిందించిన మేడే రోజు అని 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ కార్మికులు జరుపుకునే పెద్ద పండుగని ఎర్రజెండా సాధించిన విజయాల గురించి వివరిస్తూ ఎక్కడ పేదవాడు ఇబ్బందులతో పని దొరకక తన హక్కుల కోసం పోరాడుతాడో అక్కడ ఎర్రజెండా అండగా ఉంటుందని ఏ పార్టీ పుట్టిన ఏ పార్టీ వచ్చినా రాష్ట్రానికి దేశానికే పరిమితం కానీ ఎర్రజెండా మాత్రం ప్రపంచ మంతట ఉన్నదని అలాంటి ఎర్రజెండా నీడలో మనం ఉన్నందుకు గర్వపడాలని ఎక్కడ కష్టం వచ్చినా ఎర్రజెండా తోడుగా ఉంటుందని కార్మికులకు అండ దండ ఎర్రజెండని అలాంటి ఎర్రజెండా మనకు ఎల్లప్పుడు తోడుగా ఉంటూ అన్యాయము జరిగిన నిలదీసి దొరల గడిలను బద్దలు కొట్టిన చరిత్ర ఎర్ర జెండాకు ఉన్నదని వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎర్రజెండా ఎక్కడ అన్యాయం ఉన్న అక్కడ ఉంటుందని అన్నారు. ఈ వేడుకలకు బాలాపూర్ మండల సహాయ కార్యదర్శి రెడ్డి నాయక్ శ్రీను నాయక్ శత్రు నాయక్ లేని నగర్ శాఖ కార్యదర్శి పిచ్చిరాజు, ఇంద్రనగర్ శాఖ కార్యదర్శి వీరస్వామి అసిస్టెంట్ కార్యదర్శి దేవయ్య, బాలాపూర్ మండల ప్రధాన మహిళా కార్యదర్శి బి యాదమ్మ మహిళా కామ్రేడ్స్ పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల విముక్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జోహార్లు.

సిద్దిపేట ప్రజాకలం మే 01.

రాయపోల్ మండల కేంద్రంలో మే డే సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గూని నందు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గూని నందు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, రైతులు, శ్రామికుల విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోనే కార్మికుల కోసం ప్రత్యేకంగా 1936లో 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ'ను స్థాపించి, వారి హక్కుల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఆ పార్టీ తరఫున పోటీ చేసిన 17 స్థానాల్లో 15 స్థానాలు గెలుచుకోవడం ఆయన నాయకత్వానికి నిదర్శనమన్నారు. అంబేద్కర్ తీసుకొచ్చిన 8 గంటల పని విధానం, వారానికి 48 గంటల పని పరిమితి, కనీస వేతనాలు, వేతన చెల్లింపు చట్టం, ఫ్యాక్టరీ చట్టం, ప్రసూతి ప్రయోజనాలు, కార్మికులకు ఆరోగ్య భీమా, పీఎఫ్ వంటి సంక్షేమ చర్యలు శ్రామిక వర్గానికి రక్షణ కవచంలా నిలిచాయని చెప్పారు. లింగభేదం లేకుండా సమాన వేతనం కల్పించేందుకు కూడా ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక ఉద్యమానికి కారల్ మార్క్స్, ఫ్రెడ్రిక్ ఎంగిల్స్ సిద్ధాంతాలు పునాది వేశాయని, వారి ఆలోచనలు కార్మికుల రాజకీయ చైతన్యానికి దోహదపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా "కార్మికుల హక్కుల పితామహుడు డా. బి.ఆర్. అంబేద్కర్‌కు జోహార్లు" తెలుపుతూ, ప్రజలందరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, ఇంద్రకరణ్, మహేందర్, అజయ్, కనకయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధుని మార్గదర్శకాలే ప్రపంచానికి దిక్సూచి

### రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు.

సిద్దిపేట ప్రజాకలం మే 01.

గౌతమ బుద్ధుడు అందించిన శాంతి, అహింస, సత్యం, మానవత్వ సందేశాలు, మార్గదర్శకాలే సమాజానికి దిక్సూచి అని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో గౌతమ బుద్ధుడు 2570 జయంతిని పురస్కరించుకుని గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సామరస్యం వంటి విలువలు మనుషుల మధ్య పెంపొందినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని తెలిపారు. "వైరాన్ని ప్రేమతోనే జయించగలం" అనే బుద్ధుని సందేశం ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. మనిషి బాధల మూలం గత జ్ఞాపకాలు, భవిష్యత్తు ఆందోళనలేనని, బుద్ధుడు బోధించినట్లుగా వర్తమానంలో జీవించడం ద్వారా మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని ఆయన అన్నారు. యువత ముఖ్యంగా ధ్యానం, సత్యం, అహింస వంటి విలువలను అలవర్చుకుని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. బుద్ధుని ఆశయాలను కొనసాగించాలని సంకల్పించారు. బుద్ధుని జ్ఞాన వెలుగు ప్రతి మనిషి జీవితాన్ని సన్మార్గంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ, సమాజంలో ప్రేమ, శాంతి విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్, శ్రీకాంత్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

- ప్రపంచ కార్మికులారా ఏకం కండి.
- మోడీ పెట్టుబడిదారుల ముద్దుబిడ్డ.
- లేబర్ కోడ్లతో కట్టుబానిసలుగా కార్మికులు
- లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.
- మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ
- మే డే స్ఫూర్తితో ఉధృత పోరాటాలు
- కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి.
- ఐక్యత పోరాటం ఇది సీఐటీయూ నినాదం
-మేడే లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కరాములు.



సంగారెడ్డి ప్రతినిధి మే 01 (ప్రజా కలం):

అమెరికా సామ్రాజ్య వాద కాంక్షతో ఇతర దేశాలపై అకారణంగా యుద్ధాలకు పాల్పడుతుందని, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాటం చేయాలని సిఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు. శు క్రవారం మేడే (కార్మిక దినోత్సవం) సందర్భంగా సంగారెడ్డిలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని వివిధ పరిశ్రమల నుంచి సంగారెడ్డి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చుక్క రాములు మాట్లాడుతూ శ్రామికవర్గం తమ హక్కుల సాధన కోసం దీక్ష దినంగా మేడేను జరుపుకుంటున్నదన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని 8 గంటల పని దినాన్ని తమ హక్కుగా సాధించుకున్న చరిత్ర ఈ మేడేకు ఉందని తెలిపారు. కానీ ఇప్పుడు పాలకులు తిరిగి మళ్లీ పనిగంటలు పెంచేటటువంటి చట్టాలను మార్పు చేస్తున్నారని, ముఖ్యంగా మన దేశంలో 29 కార్మిక చట్టాలను నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారన్నారు. దాని పర్యావసానంగా ఈవాళ 12 గంటలు పని చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం సంఘం పెట్టుకోవడం ప్రశ్నార్థకంగా మారిందని, సంక్షేమ కార్యక్రమాల పేరుతో అమలు జరుగుతున్న ఈఎస్ఐ, పీఎఫ్ వంటివి ఇప్పుడు ఇవ్వాల్సిన అవసరం లేదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ చట్టం అమలులో లేనటువంటి పరిస్థితి ఉందని, ఒక్క మాటలో చెప్పాలంటే పనిగంటల మీద పరిమితి లేదు... చట్టాల అమలు లేదు. కార్మికుడు యూజ్ అండ్ త్రో పద్ధతులలో ఒక పేపర్ ప్లేట్ లో తిని బయట పడేస్తుంటం.. టీ గ్లాస్లో టీ తాగి పడేస్తున్నట్లుగా పెట్టుబడిదారులు కార్మికులను అవసరం ఉన్నప్పుడు పనిచేయించుకోవాలి. అవసరం తీరిన తరువాత సులువుగా తొలగించేటట్టుగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఈ వాళ పెట్టుబడి దారులకు లేబర్ కోడ్స్ రూపంలో వరమిచ్చిందన్నారు. దీనిని సీఐటీయూ ఇతర ట్రేడ్ యూనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వివరించారు. ఈ మేడే సందర్భంగా కార్మికవర్గానికి పిలుపునిస్తున్నాం.. మనం చికాగో పోరాటం స్ఫూర్తితోటి రాబోయే కాలంలో హక్కుల సాధనకోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

యుద్ధంతో దేశంలో తీవ్ర పరిణామాలు..

అమెరికా ఇవాళ ఇరాన్ మీద చేస్తున్న యుద్ధం తోటి మన దేశంలో కూడా తీవ్ర పరిణామాలు జరుగుతున్నాయని, ఇప్పటికే ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడడంతో పాటు గ్యాస్ సిలిండర్ల ధరలు పెరిగినయ్. పెట్రోల్, డీజిల్ దొరకడం లేదు. కిలోమీటర్లు బారులు తీరాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇందన ఖర్చు పెరిగితే అన్ని వస్తువుల ధరలు పెరుగుతయ్. కానీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందన్నారు. ఒక స్వతంత్ర భారత దేశంలో ఇంతపెద్ద దేశం అలీన దేశమైనటువంటి మన దేశం ఈవాళ ఈ దుర్మార్గాలను ఖండించే పరిస్థితిలో లేదని, అమెరికాకు మన నరేంద్రమోడీ, మన బీజేపీ ప్రభుత్వం పూర్తిగా సాష్టాంగ పడ్డ పరిస్థితి కనబడుతుందన్నారు. యుద్దాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ శాంతి కావాలని కార్మిక వర్గం డిమాండ్ చేస్తుందని అన్నారు. దేశంలో ధరలు పెరుగుతున్నయ్ కానీ వేతనాలు పెరగడం లేదని, అందుకని కనీస వేతనాలు కేంద్రం పరిధిలో రాష్ట్రం పరిధిలో ఈ వాళ సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నయన్నారు. అందుకని తక్షణవే వేతనాలు సరిచేయాలని, ఇప్పుడున్నటువంటి ధరల ప్రకారం ఒక కుటుంబం బతకాలంటే రూ.26వేలు ప్రతి నెల వేతనాలు పొందితే తప్పా ఒక కుటుంబం బతికే పరిస్థితి లేదని, మోడీ ప్రభుత్వం రోజుకు రూ.178 ఇస్తా అంటుందని, కనీస వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా సరి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దీని కోసమే ఇప్పుడు దేశ రాజధాని నగరం డిల్లీ చుట్టుపక్కల కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారు. 50వేల మంది ఈవాళ రోడ్ల మీదకు వచ్చారని, వారికి యూనియన్లు లేవు.. వాళ్లంతల వాళ్లే ఈ వాళ రోడ్లమీదకు వచ్చి వేతనాల కోసం డిమాండ్ చేస్తే మరి బీజేపీ ప్రభుత్వం ఆ కార్మికుల మీద దమన కాండ అమలు చేస్తూ అరెస్టులు, నిర్భందాలకు గురిచేస్తున్నదని, దీనిని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తున్న నోయిడా కార్మికులకు సంఘీభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. పోరాటం విజయవంతం కావాలని మేము ఈ సందర్భంగా కోరుకుంటున్నాం. అక్కడ కూడా కనీస వేతనమే సమస్యగా ఉందని, అందుకని అంతిమంగా ఈ దేశంలో కనీస వేతనం రూ.26వేలు పెంచితే తప్పా కార్మికులకు ఉపశమనం జరగదని మేడే సందర్భంగా మేం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఐక్యత పోరాటం ఇది సీఐటీయూ నినాదం. కాబట్టి మనం ఐక్యమత్యంగా ఉంటేనే సాధించుకుంటాం. మంచి వేతనాలు పొందుతం. మన యూనియన్లు ఉన్న కంపెనీలలో కాంట్రాక్టు కార్మికులకు ఈవాళ జీఓలో జీతం పెంచకపోయిన జీఓ రాకపోయిన యజమానులతో కొట్లాడి జీతాలు పెంచుకుంటున్న పరిస్థితి ఉంది. ఇది చాలా ముఖ్యమైన విషయం. కాబట్టి ఐక్య పోరాటాల వైపు అందరం ముందుకు సాగాలి. మేడే సందర్భంగా ఐక్య మత్యాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా ఉపాధ్యక్షుడు బాగారెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి ఎం.యాదగిరి, ప్రసన్న కుమార్, ప్రవీణ్, సురేష్, శ్రీధర్, రామ్ రెడ్డి, భీమ్ రెడ్డి, మోహన్ రెడ్డి, పరమేశ్వర్ సువర్ణ, సదానందం, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు ఆరుగురు అక్కడికక్కడే మృతి

- ఒకరి పరిస్థితి విషమం - శంషాబాద్ ఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం - ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు
- దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తూ తిరిగిరాని లోకాలకు -దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి కేటీఆర్



రాజేంద్రనగర్, మే 01, (ప్రజా కలం)

శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద గోల్కొండ ఓ ఆర్ ఆర్ వద్ద ఆగి ఉన్న లారీని వేగనార్ కారు ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఓ ఆర్ ఆర్ పెద్ద గోల్కొండ జంక్షన్ వద్ద చోటు చోటుచేసుకుంది, స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మే మొదటి రోజు హైదరాబాదు నుంచి కుటుంబ సభ్యులతో కలిసి వేగనార్ కారులో యాదగిరిగుట్టకు బయలుదేరి ఉదయం దైవ దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 16 దగ్గర ఆగి ఉన్న లారీని కారు నెంబర్ (టి ఎస్ 23 ట2298) ఢీకొట్టడంతో కారులో ఉన్న ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారని ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వెంటనే ఆసుపత్రులకు తరలించడం జరిగింది అని తెలిపారు. మరణించిన వారి లో డ్రైవర్ బొల్లి శివకుమార్ వయసు 37 సంవత్సరాలు నివాసం సనత్ నగర్ హైదరాబాద్ స్వస్థలం సిరిసిల్ల చెందిన వారని, మరణించిన వారిలో బొల్లి లాస్య భర్త శివకుమార్, బొల్లి రిషిత తండ్రి శివకుమార్, కోడెం శ్రీనివాస్ వయస్సు 40 సంవత్సరాలు, కృష్ణచంద్ర మైనర్, కొడెం మాధవ్ మైనర్, చికిత్స పొందుతున్నది శ్వేత భర్త శ్రీనివాస్ వయసు 35 సంవత్సరాలు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతోటే ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ ఆర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు సిరిసిల్ల వాసుల మృతి పట్ల కేటీఆర్ దిగ్భ్రాంతిని ఆవేదన వ్యక్తం చేశారు బాధితులంగా అండగా భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సిరిసిల్ల వాసుల ఆరుగురు మృతి చెందిన పై మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వార్త తెలిసిన వెంటనే తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ముఖ్యంగా సిరిసిల్ల బిఆర్ఎస్ నాయకులు బోల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన కేటీఆర్ వారికి ధైర్యం చెబుతూ తాము అన్ని విధాలు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రమాద గురించి సమాచారం అందిన వెంటనే కేటీఆర్ తన కార్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘటన స్థలానికి వెళ్లి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని తన పి ఏ మహేందర్ రెడ్డిని ఆదేశించారు. శంషాబాద్ ఏసిపి నాగభూషణంతో స్వయంగా మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయం సహకారాలు అందించడంలో ఎక్కడ జాప్యం జరగకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేటీఆర్ ఆదేశాల మేరకు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించేలా తన బృందాన్ని కేటీఆర్ దగ్గరుండి పర్యవేక్షించమన్నారు. తన నియోజకవర్గ ప్రజల ప్రాణాలు ఇలా రోడ్డు ప్రమాదంలో పోవడం తనని ఎంతగానో కలచివేసిందని, మృతుల కుటుంబాలకు పార్టీ పరంగా, వ్యక్తిగతంగా, పూర్తిస్థాయిలో తోడుంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.





## రైతులకు ఇబ్బందులు లేకుండా రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, ప్రతినిధి మే01 ( ప్రజా కలం):

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ మాధురితో కలిసి ఆయన ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, ట్యాబ్ ఎంట్రీలు, కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, గన్ని బ్యాగుల లభ్యత, తేమ కొలిచే యంత్రాలు, రైతుల ఖాతాల్లో జమ అయిన చెల్లింపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు కీలక సూచనలు జారీ చేశారు. ప్యాక్స్, డీసీఎంఎస్, ఐకేపీల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కొనుగోలు కేంద్రాలను తక్షణమే పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా ధాన్యం సేకరణ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## కందుకూరు చౌరస్తాలో పెద్ద ఎత్తున మే డే వేడుకలు

### మేడే ను పోరాట దీక్ష దినంగా పాటించాలి

### సిఐటియు కందుకూరు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్

మహేశ్వరం, మే 01,(ప్రజా కలం)

సిఐటియు కందుకూరు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 140 వ మేడే ఉత్సవాలు పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి కందుకూరు చౌరస్తాలో పెద్ద ఎత్తున డి జె లతో ర్యాలీతీయటం జరిగింది. ఈ మేడే సభకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బాక రామచందర్ పాల్గొని. మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడే ను పోరాట దీక్ష దినంగా పాటించాలని ఆయన అన్నారు. నూట నలభై సంవత్సరాల క్రితం 1886లో చికాగో నగరంలోనీ హేమార్కెట్ లో జరిగిన వేలాది మంది కార్మికులు పని గంటల పోరాటం ఎనిమిది గంటల పని దినం కావాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ కార్మికులు ప్రదర్శన చేశారన్నారు అట్టి ప్రదర్శనలు జీవించుకోలేని పెట్టుబడిదారులు కార్మికులను పిట్టలు




కాల్చినట్టు కాల్చి చంపారు అయినా పట్టు వదలకుండా ధర్నాలు సమ్మెలు చేసన్తా ఎనిమిది గంటల పనిని విధానాన్ని సాధించుకున్నారన్నారు. గ్రామపంచాయతీ వర్గాలకు నేటికి జీతాలు రాక రెండు నెలలు అవుతుందని ఉపాధి కూలీల డబ్బులు రాక కూలీలు ఇబ్బందుల పాలవుతున్నారు అన్నారు. ఆశ వర్కర్లను ఇట్టి చాకిరి చేయించుకుంటూ నాన్న ఇబ్బందులు చేస్తున్నానన్నారు వచ్చే జీతాలే తక్కువ అయినా టైం కు రాక పూట గడవని పస్తులు ఉన్నాయని అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశాలను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అంగనవాడి టీచర్లను ప్రభుత్వాలు అన్ని పనులు చేయించుకుంటూ చివరకు ప్రీ ప్రైమరీ తీసుకొచ్చి అంగన్వాడీ టీచర్ల పొట్టకూడుతుందని అన్నారు ప్రీ ప్రైమరీ అంగన్వాడీ టీచర్లకు అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు.

భవన నిర్మాణ కార్మికులందరికీ వెంటనే లేబర్ కార్డు ఇవ్వాలని 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు ఎన్నో పోరాటాలు చూసి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు లేనియెడల మే డే స్ఫూర్తితో కార్మికులను ఏకం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం ఉనికి పూనుకుంటామని సీఐటీయూ జెండాలు నేదూనూర్, దాసర్లపల్లి మిషన్ భగీరథ కరెంట్ ఆఫీస్ ఆకుల మైలారం గూడూరు కందుకూరు కందుకూరు ఎక్స్ రోడ్ లో ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ జండా భవన నిర్మాణ కార్మికులు నిర్మించినటువంటి జెండాలో ఆవిష్కరించడం జరిగింది. అలాగే ఈ సందర్భంగా భవనిర్మాణ కార్మిక సంఘం మండల కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుట్టి బాల్ రాజ్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సత్తన్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ళ కుమార్, సిఐటియు మండల నాయకులు శేఖర్, పోల్కం శ్రీరాములు ఎం యాదయ్య చిందం అంజన్న, శ్రీకాంత్, శ్రీనివాస్ సురేష్ యయు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల అదుపునకు ప్రాధాన్యత

- ప్రాథమిక పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణ కృషి
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తరుణ్ జోషి
- కమిషనరేట్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన
- అభివృద్ధి, సిబ్బంది నియామకంపై ప్రత్యేక దృష్టి
- ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- సిబ్బందితో నూతన పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి




మహేశ్వరం, మే 01,(ప్రజా కలం)

ఫ్యూచర్ సిటీ నూతన పోలీసు కమిషనర్‌గా తరుణ్ జోషి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తుక్కుగూడలోని కమిషనరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన తరుణ్ జోషికి తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. 2004 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన, ఇంతకుముందు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్‌గా పని చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా పని చేసిన జి. సుధీర్ బాబు పదవీ విరమణ చేయడంతో, ఆయన స్థానంలో తరుణ్ జోషిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తరుణ్ జోషి గారు పంజాబ్ రాష్ట్రంలో జన్మించారు. ఆయన పటియాలాలోని గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ నుండి బీడీఎస్ పూర్తి చేసి దంత వైద్యుడిగా పనిచేశారు. అనంతరం 2004లో సివిల్ సర్వీసెస్‌లో ఉత్తీర్ణత సాధించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారిగా నియమితులయ్యారు. తదుపరి 2014లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పోలీస్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ పూర్తి చేసి, 2019లో ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు. 2014 నుంచి 2016 వరకు ఆదిలాబాద్ ఎస్పీగా పని చేసిన తరుణ్ జోషి, అనంతరం హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా, స్పెషల్ బ్రాంచ్ జాయింట్ సీపీగా సేవలందించారు. రాచకొండ, వరంగల్ పోలీస్ కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత ఏసీబీ డైరెక్టర్‌గా, విధులు నిర్వహిస్తూనే ఉన్నత విద్యను కొనసాగిస్తూ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పోలీసు మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. అనంతరం ఎల్‌ఎల్‌బీ చదివి అదే విశ్వవిద్యాలయంలో టాప్ ర్యాంక్ సాధించారు.

పర్వతారోహణ ఆయనకు హాబీ. 2017లో హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుని, అదే ఏడాది అక్టోబర్‌లో మౌంట్ రీనాక్‌ను అధిరోహించారు. ఇప్పటి వరకు పలు ప్రముఖ పర్వతాలను అధిరోహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి, సిబ్బంది నియామకంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రాథమిక పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణ, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల అదుపునకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై కూడా దృష్టి పెట్టుతామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను అరికడతామన్నారు. ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పొందేలా పారదర్శకంగా సేవలు అందిస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన తరుణ్ జోషికి తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల అదుపునకు ప్రాధాన్యత

## మేడే స్ఫూర్తితో పోరాడి 44 కార్మిక చట్టాలను కాపాడుకుందాం

### తుక్కుగూడ, మంఖల్ ఫ్యాబ్సిటీ, హార్డ్వేర్ పార్క్‌లో మే డే వేడుకలు

### బి దత్తు నాయక్ నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



మహేశ్వరం, మే 01, (ప్రజా కలం)

అంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు నేడు మహేశ్వరం నియోజకవర్గం కేంద్రం, తుక్కుగూడ, మంఖల్ పరిశ్రక ప్రాంతం, ఫ్యాబ్సిటీ, హార్డ్వేర్ పార్క్ ప్రాంతాలలో ఏఐటియుసి అనుబంధ యూనియన్ల ఆధ్వర్యంలో ఘనంగా మేడే నిర్వహించారు.

ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదిస్తూ సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలి అని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు, పి దేవేంద్ర గౌడ్ లు అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ నాడు అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఏకమై పోరాడి పని గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్ ల ను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు.

కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే దినాన్ని పోరాటాల దినంగా మార్చి భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా వైట్ క్లిప్ యూనియన్, ఆర్ఎంసి యూనియన్, ట్రిప్రేవాలా, జెన్ టెక్నాలజీ, మిస్సెన్ఇండియా , కాంట్రాక్ట్ కార్మికుల సంఘం, ఆటో డ్రైవర్స్, డీసీఎం, ట్రాలీ యూనియన్స్, దేవేందర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మొత్తం 18 జండాలను ఏఐటిసి ఆధ్వర్యంలో ఎగిరేయడం జరిగింది.

అదేవిధంగా సిపిఐ ఆధ్వర్యంలో మహేశ్వరం కేంద్రంలో జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐట యుసి నాయకులు పి దేవేంద్ర గౌడ్ కొమ్మ గళ్ళ రాజు, శ్రీశైలం బ్రహ్మాచారి కోటేష్ యాదయ్య చంద్రశేఖర్ శ్రీరాములు అనిల్ సాయి భాస్కర్ రవి జ్యోతి సావిత్రి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## మే 2న నిర్వహించే నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలి

### - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



మహేశ్వరం, మే 01,(ప్రజా కలం)

మే,2న నిర్వహించే నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గం స్థాయి సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు, జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాల మండల కార్యలయం బహిరంగ ప్రదేశం ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని, నియోజకవర్గం స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, నియోజకవర్గం స్థాయి సభలలో ఆర్డీఓలు, తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు.

మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గం స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### -టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

### సంగారెడ్డిలో ఘనంగా మే డే వేడుకలు

సంగారెడ్డి ప్రతినిధి మే 01 (ప్రజా కలం):

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమోఘమని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికులు కీలక శక్తిగా నిలుస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి భద్రత, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు గౌరవంతో జీవించేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కార్మికులు తమ పనుల్లో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో పని చేసే కార్మికుల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, అవగాహనతో పనిచేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.




కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమం లో కొందరు కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ,అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడ లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

## కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి శాలువాలతో సన్మానం చేసిన ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, మే 01,(ప్రజా కలం)

మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) సందర్భంగా నాదర్గుల్ డివిజన్-57 పరిధిలోని అల్మాస్‌గూడ వార్డు ఆఫీస్ నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమాజ నిర్మాణంలో




కార్మికుల పాత్ర అత్యంత కీలకమని, పట్టణ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిరోజూ కష్టపడుతూ సమాజానికి అండగా నిలుస్తున్న కార్మికులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అదేవిధంగా, మేడే సందర్భంగా కార్మికుల పట్ల తమ కృతజ్ఞతను తెలియజేస్తూ వారికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సహాయం వారి అవసరాలకు తోడ్పడాలని ఆకాంక్షించారు.మేడే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గడ్డన్నారం మార్కెట్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,నవారు మల్లారెడ్డి,దిండు శ్రీనివాస్ గౌడ్ వినయ్ యాదవ్ ముఖ్య అతిథిలుగా పాల్గొని, కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మేడే ప్రతి కార్మికుడి జీవితంలో అభివృద్ధి, సంతోషం, భద్రత తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ని వెంటనే సస్పెండ్ చేయాలి

## బిజెపి రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, మే 01,(ప్రజా కలం)

గ్రేటర్ హైదరాబాద్ లోని బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ని వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జన గణన కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య మాజీ మేయర్ల దగ్గరకు వెళ్లి వారి ద్వార జన గణన యాప్ తో జనగణన



ప్రారంభం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బడంగుపేట్ సర్కిల్ లో అధికారికంగా విజిలెన్స్, ఏసిబి అధికారుల బృందం విచారణ లో 122 కోట్ల కుంభకోణం జరిగితే 10 అధికారుల సస్పెండ్ అయి ఇంకా విచారణ కొనసాగుతున్న సమయంలో డిప్యూటీ కమిషనర్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల వారు అవినీతి అక్రమాలకు మద్దతు ఇస్తున్నారా లేక అధికార పార్టీ అడుగులకు మడుగులు పడుతూ ప్రతిపక్షాలను కించపరచడం సహించరని విషయం ఈ విషయమై గ్రేటర్ కమిషనర్ కల్పించుకొని వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి రాష్ట్ర కో అపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులు తీరు మార్చుకోవాలి లేకపోతే నిరసనలతో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని కోలన్ శంకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర నేత హెచ్చరించారు.

# కల్వకోలు గ్రామంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలి

## కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, ఏప్రిల్ మే 01,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మండల్ హౌసింగ్ డిఈ, బిక్కు నాయక్, మండల్ హౌసింగ్ ఏఈ, వెంకటేశ్వర్, పిలిపించి లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న ఇండ్లు తొందరగా కట్టుకోవాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పెండింగ్లో ఉన్న బిల్లు కూడా తొందరగా రిలీజ్ చేయాలని ఆఫీసర్లకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్ లబ్ధిదారులు ఆముదాలపల్లి లక్ష్మి ఆశిపల్లి ప్రదీప్ బక్క నీ సునీత గూడెం రాములు తదితరులు పాల్గొన్నారు.






# అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మేడే) శుభాకాంక్షలు తెలియచేసిన పి ఎ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ

చందానగర్ ప్రజా కలం న్యూస్ ప్రతినిధి: మే 1

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం(మేడే) పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిరియాల రాఘవ రావు ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి చీరల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొని చీరలను పంపిణీ చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గౌరవ పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అమెరికా దేశం లో చికాగో నగరంలో ఎనిమిది పనిగంటలకోసం ప్రారంభమైన కార్మికుల పోరాటం నేడు ప్రపంచ వ్యాప్తంగా మేడే ఉత్సవంగా పరిఢవిల్లింది అని, శ్రామిక శక్తిని మించిన ఆస్తి లేదు. శ్రామికుల భాగస్వామ్యం లేని అభివృద్ధి లేదు. రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోధాలను అభివృద్ధి మెట్లుగా మలిచే కార్మిక శక్తికి వందనం అని, శ్రమను గౌరవిద్దాం..శ్రమను గుర్తిద్దాం..శ్రమ చేద్దాం..కార్మిక, కర్షక, సంఘటిత, అసంఘటిత రంగాల కార్మిక, ఉద్యోగ సోదర సోదరీమణులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శ్రామికుల కష్టాన్ని గుర్తించి గౌరవిద్దాం. కార్మికులంతా ఆరోగ్యం, సంపదతో బాగుండాలని , కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు ఈ మేడే అని , కార్మికుల, కర్షకుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అని,కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు అని,కార్మికుల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అని, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, శ్రమనే ఆయుధంగా నమ్ముకుని వారి జీవితాన్ని త్యాగం చేస్తూ ,ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపిన వారు అని, కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. మే డే సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిరియాల రాఘవ రావు ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి చీరలను పంపిణీ చేయడం గొప్ప విషయం అని, ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పి ఎ సి చైర్మన్ గాంధీ కొనియాడారు పారిశుధ్య సిబ్బంది తల్లిదండ్రులతో సమానం అని , కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు మన పరిసర ప్రాంతాలను ,కాలనీ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతు,కాలనీ లలో ప్రశాంత వాతావరణం కల్పించుట కోసం నిత్యం పని చేస్తున్నారు అని, ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రంగా చేస్తూ నిత్య శ్రామికులు గా పనిచేస్తున్నారు అని , పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేస్తారు అని వారి సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాడమే కాకుండా వారి ఆరోగ్యము, రక్షణ కూడా మన బాధ్యత అని , పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య భద్రతే మన భద్రత అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మిరియాల రాఘవ రావు ,రఘునందన్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మిరియాల ప్రీతం, రాజన్, శ్రీహరి, ఉదయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# వాడవాడలో మేడే సందర్భంగా ఎగిరిన ఎర్రజెండాలు.

ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

141 వ మే డే సందర్భంగా నేడు కుత్బుల్లాపూర్ మండలంలోని అన్ని ప్రాంతాలలో సిపిఐ మరియు ఏఐటియుసి ఆధ్వర్యంలో అరుణ పతాకని మే డే ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. లెనిన్ నగర్,శ్రీనివాస్ నగర్, మక్దుమ్నగర్,బీరప్ప నగర్, అంజయ్య నగర్, జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్, రాజీవ్ గృహకల్ప, రాంకీ, గుబురు గుట్ట, గిరీనగర్,గాంధీ నగర్,రంగారెడ్డి నగర్, ఐడిపిఎల్ ఆటో స్టాండ్,ఈఎస్ఐ హాస్పిటల్, షాపూర్ నగర్ హమాలీ అడ్డ, షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్, ప్రీమియర్ కంపెనీ, కేకులే,సత్య ఫ్యాబ్రికేషన్, తదితర ప్రాంతాలలో మేడే సందర్భంగా ఎర్రజెండాలను ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని రోజురోజుకు పెరుగుతున్న ధరలు నిరుద్యోగం సమస్యల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం కమ్యూనిస్టు పార్టీ నే అని భావిస్తూ కమ్యూనిస్టు పార్టీ వైపు చూస్తున్నారని దానికి అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మరియు ఏఐటియుసి నాయకత్వం పనిచేయాలని అప్పుడు మనం కోరుకునే సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. మే డే సందర్భంగా చికాగొ అమరవీరుల స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సందర్భంలో మరోసారి కార్మికులంతా ఏకమై కార్మిక రాజ్యం కోసం పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావు నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి ఉత్తేజ నింపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసురత్నం, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బాబు భాస్కర్ కృష్ణ, యువజన సమైక్య అధ్యక్షులు సంతోష్ రెడ్డి, నాయకులు సదానంద్, మాజీ కౌన్సిలర్ నర్సయ్య,

వీరస్వామి, సంతోష్, సుధాకర్, సహదేవరెడ్డి, సామెల్, మునలయ్య, కీర్తి,నరసింహా రెడ్డి,నంగిరెడ్డి, శ్రీనివాస్, సామెల్,మునలయ్య, నరసయ్య, మధు, రాజు, ఇమామ్, యాదగిరి, జావేద్,జహంగీర్, ఆదిల్, చందు, పూర్ణచందర్, యాదగిరి,ప్రకాష్, దుర్గాప్రసాద్, భీమేష్, బక్కరి, మల్లేష్, శ్రీనివాస్, మజ్జి గౌరీ,రమేష్,కృష్ణ కమలమ్మ చంద్రావతి జ్యోతి లతోపాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# మేడే కార్మికుల త్యాగాలకు ప్రతీక:సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు మహెందర్



హైద్రాబాద్ మే 01(ప్రజాకలం న్యూస్)

శ్రామికుల త్యాగాలు, పోరాటాలకు ప్రతీక మేడే అని సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు మహెందర్ పేర్కొన్నారు.మేడే సందర్భంగా శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబర్పేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి జెండా ఆవిస్కరించారు.ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికీ అనేక రంగాలలో కార్మికులు తమ హక్కులు, సరైన వేతనాల కోసం పోరాడుతున్నారని అన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, రాములు,సుబ్బారావు, షబానా,అఖిల్,నాగేందర్, నరసిరెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో ఆపరేటర్ మృతి

**-బస్తాలను పైకి ఎత్తే యంత్రం కింద పడి మృతి**
**-మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే మృతి...**
**-మృతునికి న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు..**

వలిగొండ మే 1 ప్రజాకలం:రైస్ మిల్లులో పని చేస్తున్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన కార్మికుడు లిఫ్టింగ్ మిషన్ (బస్తాలను పైకి ఎత్తే యంత్రం) కింద పడి మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర ప్రదేశ్ కి చెందిన కృష్ణ అలియాస్ హన్సిలాల్ (30) పులిగిల్ల గ్రామంలో



గత 15 రోజుల నుంచి హనుమాన్ బిన్నీ మోడ్రన్ మిల్లు లో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు.గన్ని బ్యాగులను ఎత్తే హైడ్రాలిక్ మిషన్ కండిషన్ లేకపోవడంతో గురువారం యంత్రం పైకి ఎక్కి మరమ్మత్తులు చేస్తుండగా అకస్మాత్తుగా అతని మీద పడటంతో ఛాతి,భుజానికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఒక పాప ఒక బాబు పిల్లలు ఉన్నారు.రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కృష్ణ మృతి చెందినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నాడు.ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.



# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**- శ్రమజీవుల హక్కుల కొరకు నిరంతరం ఎర్రజెండా పోరాటం**
**- నాగారంలో మేడే కార్యక్రమాలు నిర్వహించిన**
**- మహేశ్వరం మండల సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య**

మహేశ్వరం, మే 01,(ప్రజా కలం)

మే డే ప్రపంచ కార్మికులారా ఏకంకండి మహేశ్వరం మండలం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య సిపిఐ పార్టీ జెండా ఎగారావేయడం జరిగింది. అదే విధంగా నాగారం గ్రామం లో కూడా జెండా ఎగారావేయడం జరిగింది.అదే విధంగా దత్తు నాయక్ మహేశ్వరం మండలం లో ఏఐటీయూసీ జెండా ఎగారావేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాటి యాదయ్య మాట్లాడుతూ శ్రమజీవుల హక్కుల కొరకు నిరంతరం ఎర్రజెండా పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. పేద ప్రజల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేసేదని ఎర్రజెండే అని అన్నారు. 12 గంటల పని దినాలను కుదించి 8 గంటల పని విధానం కొరకు అనేక పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్నారు. 141 సంవత్సరాల నుండి ఏ ఐ టి యు సి కార్మికుల కొరకు అనేక పోరాటాలు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవేందర్, బ్రహ్మచారి,యాదయ్య, కందుకూరు కార్యదర్శి రాజు, రాములు, ఈశ్వరయ్య, నాగమ్మ,చంద్రయ్య, కుమార్, అరుంధ, నరసింహ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ జిహెచ్ఎంసిలో మేడే వేడుకలు

## మేడే వేడుకల్లో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్

శంషాబాద్, మే 01,(ప్రజా కలం)

సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సిఐటియు జెండాను శ్రామిక మహిళ ఈ జిల్లా నాయకురాలు ముఖ్యఅతిథిగా పాల్గొని సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్,రైతు సంఘం జిల్లా కోశాధికారి జి విక్రమ్ కుమార్, సి ఐ టి యు మండల నాయకులు జె సామిల్, సిఐటియు మండల సీనియర్ నాయకులు ఎం దర్శన్, సిఐటియు శ్రామిక మండల నాయకురాలు స్వప్న,మున్సిపల్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా నాయకులు జయేందర్ నాగేష్, మండల సీనియర్ నాయకురాలు యాదమ్మ,సుజాత,మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గణేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కొత్తపల్లి మల్లేష్ ఇంటింటి చెత్త మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ముంబైలో ఘనంగా మూడు జయంతుల ఉత్సవం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 01:
మజ్దూర్ మజ్దూర్ భాయి భాయి మజ్దూర్ సంఘటన (యూనియన్) ఆధ్వర్యంలో ముంబై విలేపార్లే నాకా/అడ్డ వద్ద మేడే, మహారాష్ట్ర దినోత్సవం, బుద్ధుడి జన్మదినం సంయుక్త 3వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట్లో చికాగో పట్టణంలో కార్మికుల హక్కుల కోసం అసువులు బాసిన అమరవీరులకు, "సంయుక్త మహారాష్ట్ర" సాధన



పోరులో అమరులైన 108మంది వీరులకు నివాళి అర్పించారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు రమేశ్ చౌవల్ మాట్లాడుతూ దేశంలో శ్రమజీవుల పరిస్థితి దారుణంగా మారుతుందని, ఐతే కార్మికులు నిర్లక్ష్యం చేయవద్దని వారిని హెచ్చరిస్తూ... మంచి మార్పుకు అంబేద్కర్ చెప్పినట్లు "ఐక్యత –మరింత ఐక్యత, పోరాటం –మరింత పోరాటం" అనే మార్గాన్ని అనుసరించాలని పిలుపు నిచ్చారు. ఈ ఉత్సవంలో నాయకులు నారపాక లక్ష్మణ్ మహరాజ్, కున్బి నారాయణ, డిఎంకె పోశన్న, కాసిం బాయ్, భాస్కర్ నర్వాడే, బాబు తాటిపెల్లి, మాట్ల రమేష్, లక్ష్మిప్రియ చౌవల్, రుక్మిణాక్క, తెలుగు సమాచార్ ఎడిటర్ సిరిమల్లె శ్రీనివాస్, జర్నలిస్ట్ బిక్షపతి పద్మశాలి, ఎల్డి రఘునాథ్ పద్మశాలి, అడ్వైజర్ మూలనివాసి మాలజీ పాల్గొన్నారు. చివరలో యూనియన్ ద్వారా వందమంది నాకా వర్కర్లకు శాల్వాలు కప్పి సన్మానించారు.

# ద్విచక్ర వాహనాల దొంగను అరెస్టు చేసిన పోలీసులు

## - అతడి వద్ద నుండి 5 బైకుల స్వాధీనం
## - ఎల్లారెడ్డి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 ప్రజా కలం : ఎల్లారెడ్డి పోలీసులు పట్టణానికి చెందిన ఓ ద్విచక్ర వాహనాల దొంగను శుక్రవారం పట్టుకుని అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.... ఎల్లారెడ్డి పట్టణానికి (న్యూ ఆబాది) చెందిన మహమ్మద్ అహ్మద్ అనే వ్యక్తి కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో, అతను గత కొంతకాలంగా ద్విచక్ర వాహనాల దొంగ తనాలకు పాల్పడుతు న్నాడు. అతను డూప్లికేట్ తాళాలు ఉపయోగించి బైకులను దొంగతనం చేసి, వాటి నెంబర్ ప్లేట్లను మార్చి తన అవసరాలకు వినియోగిస్తున్నాడు. గత ఏప్రిల్ 26న ఎల్లారెడ్డి వారాంతపు సంతలో పార్క్ చేసిన ఒక టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని దొంగతనం చేశాడు. అనంతరం మరిన్ని వాహనాలను దొంగతనం చేయాలనే ప్రయత్నంలో ఉండగా పోలీసులు చాక చక్యంగా వ్యవహరించి శుక్రవారం అతని నివాసంలోనే పట్టుకున్నారు. అనంతరం నిందితుడిని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి విచారించగా... హీరో హోండా ఫ్యాషన్ ప్రో బ్లూ కలర్, టీవీ ఎక్స్ఎల్ గ్రీన్ కలర్, హీరో హోండా సిడి హండ్రెడ్ ఎస్ఎస్ రెడ్ కలర్, టీవీఎస్ ఎక్సెల్ గ్రీన్ కలర్, హీరో హోండా ఫ్యాషన్ ప్లస్ రెడ్ కలర్ వాహనాలను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. ఈ వాహనాలలో కొన్నింటి నెంబర్ ప్లేట్లు మార్చినట్లు గుర్తించడం జరిగిందని ఎస్సై తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాల మొత్తం విలువ రెండు లక్షల వరకు ఉంటుందని అంచనా వేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్ కు తరలించామని, ఈ కేసుతో సంబంధం ఉన్న మరిన్ని వివరాలపై విచారణ కొనసాగిస్తున్నామన్నారు. ఈ కేసును ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఛేదించిన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ రాజారెడ్డి, ఎస్ఐ మహేష్, ఎస్సై 2 సుబ్రహ్మణ్య చారి, ఏఎస్ఐ దేవా గౌడ్, కానిస్టేబుళ్లు ఇద్రిస్, అనిల్ గౌడ్, సంజీవ్, రాజేశ్వరరావు, హోంగార్డు గజిరామ్ లను జిల్లా ఎస్పీ మహేష్ చంద్ర అభినందించారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ... ప్రజలు తమ వాహనాలను భద్రంగా పార్క్ చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు, వారి చర్యలను గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని సూచించారు.




## మౌలాన్ ఖేడ్ లో ఘనంగా మే డే వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 ప్రజాకలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని మౌలాన్ ఖేడ్ గ్రామంలో శుక్రవారం మేడే వేడుకలను భవన నిర్మాణ రంగా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ సంఘం విలేజ్ అధ్యక్షులు కుసులకంటి సాయిలు మాట్లాడుతూ.... కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు చేయడం ద్వారా వాటిలో కొన్నింటిని సాధించుకున్నట్లు తెలిపారు. 2009 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కొరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. 1996 చట్టం ద్వారా కార్మికులకు సంక్షేమ ఫలాలు అందాయని, ఈ మధ్యకాలంలో అత్యధికంగా కార్మికుల కొరకు కమిటీ హాల్ నిర్మించాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎం బాబు, ప్రధాన కార్యదర్శి జి బాల్రాజ్, కోశాధికారి పి రాములు, కార్యదర్శి యు శ్రీనివాస్, పచార కార్యదర్శి పి హనుమంతు, సలహా దారుడు పి రాజు, ప్రవీణ్, మైపాల్, సతీష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 140 వ.ప్రపంచ కార్మికుల మే-డే వర్ధిల్లాలి




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 01:
నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపివేసి శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం అయ్యేవరకు కార్మికులు పోరాడాలని ,, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఏర్గట్ల మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి జి.కిషన్ పిలుపు,, 140 వ, మే–డే కార్మిక దినోత్సవం జరపాలని ౹ఖజ× రాష్ట్ర కమిటీ పిలుపులో,, భాగంగా తేదీ:1/5/2026నా మోర్తాడ్ మండల కేంద్రంలో, సుత్తి కొడవలి ఎర్రజెండా ను సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) మోర్తాడ్ నాయకురాలు చిన్నక్క ఎగుర వేసిన అనంతరం,, కార్మికుల ఉద్దేశించి సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఏర్గట్ల మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి జి కిషన్ మాట్లాడుతూ,, 1886లో ఆరోజు వివిధ పరిశ్రమంలో పనిచేసే కార్మికులను 16 నుంచి 18 గంటల పని పనిచేయించుకుంటూ పనిచేసే స్థలం వద్ద యజమాన్యం ఇబ్బంది పెట్టేవారు,, ఇబ్బంది భరించలేక ఆరోజు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కొనసాగుతుండగా, ఆరోజు అమెరికాలోని చికాకు నగరంలోని మార్కెట్లో కార్మికుల పైన ఆనాడు అమెరికా ప్రభుత్వం కార్మికుల పైన కాల్పులు చేయడం వల్ల ఆరుగురు చనిపోవడం జరిగింది ఒక కార్మికుడు తన కారుతున్న రక్తంలో తన చొక్కాను విప్పి రక్తములో ముంచి ఎగరవేసిన జెండాని ఈరోజు ఎర్రజెండాను మనం ఎగరవేసుకుంటున్నామంటే వాళ్లు ఆరోజు కొట్లాడి సాధించి పెట్టిన 8 గంటల పని దినాన్ని వివిధ పరిశ్రమంలో పనిచేసే కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకుంటే ఈరోజు మనని పరిపాలిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేయడమే కాకుండా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల ను, ఏప్రిల్ 1 నా అమలను వెనుక్కు తీసుకొని, కార్మికులు కొట్లాడి సాధించుకున్న 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని,, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,, నాన్ పిఎఫ్ కార్మికులను పర్మినెంట్ చేస్తూ పి.ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసులో కార్మికుల డబ్బులు కోట్ల రూపాయలు మొరుగుతున్నావి, ఈ డబ్బులను కార్మికులకు పెన్షన్ డబ్బులు పెంచి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,,140వ, మే–డే సందర్భంగా తెలియజేస్తున్నాం, సమస్యలు పరిష్కరించని ఎడల ప్రపంచ కార్మికులు ఏకమై మెడలు వంచి సాధించుకునే వరకు వదిలిపెట్టకూడదని,, ప్రపంచ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దయల్ సింగ్, మండల నాయకులు గంగామణి , ముత్తన్న,దుర్గయ్య, సువర్ణ,నర్సయ్య, శ్రీనివాసు,రాజేందర్, గంగు,దశరథ్,దేవన్న, ముత్యమ్మ, మాజీద్, సురేష్, వివిధ గ్రామాల నుండి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం నాయకులను సన్మానించిన అధికారులు....

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 ప్రజా కలం : మే డే దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం జరిగిన ఓ




కార్యక్రమంలో పలువురు భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులను అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మధుమోహన్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ శశి కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చేతుల మీదుగా శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ... జిల్లాలో చాలామంది కార్మికులకు లేబర్ కార్డులు లేవని, అందువలన వాళ్లకు ప్రభుత్వం తరఫున ప్రవేశ పెడుతున్న పలు రకాల సంక్షేమ పథకాలు అందడం లేవన్నారు. జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు.

## ధాన్య సేతు యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయాలి....

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 ప్రజా కలం : రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బస్తాలతో పాటు రైతుల వివరాలు తప్పకుండా ధాన్య సేతు యాప్ లో నమోదు చేయాలని ఎల్లారెడ్డి సొసైటీ క్లస్టర్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని అడవి లింగాల పీపీసీని సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సెంటర్ ఇన్చార్జికి ఆయన ఆదేశించారు. ఆయన వెంట సొసైటీ కార్యదర్శి విశ్వనాథం, సిబ్బంది, రైతులు ఉన్నారు. అలాగే మండలంలోని గండి మాసానిపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం స్థానిక తహసిల్దార్ ప్రేమ్ కుమార్ పరిశీలించి, సెంటర్ ఇన్చార్జిలకు పలు ఆదేశాలు, సూచనలు చారి చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం బస్తాలు కాంటా చేసిన వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు వెళ్లేలా చూడాలన్నారు.





## ఎస్ఎస్ సి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీకి సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 ప్రజా కలం : ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండకు చెందిన గిరిజన విద్యార్థినీ సభావాట్ హారికకు 564/600 మంచి మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో శుక్రవారం హాజీపూర్ గ్రామ పంచాయతీలో అధిక మార్కులు సాధించిన హారిక, ఆమె తల్లిదండ్రులకు స్థానిక సర్పంచ్ రతన్, పంచాయతీ కార్యదర్శితో పాటు వార్డు సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రతన్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. అప్పుడే వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు లభిస్తాయన్నారు. హారీక భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాములు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు అనుష, నరేష్, రవీందర్, గ్రామపంచాయతీ సిబ్బంది సుభాష్, మోతిరామ్, శ్రీను తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్




ప్రజాకలం /జగద్గిరిగుట్ట (ప్రతినిధి).
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే 1 పురస్కరించుకొని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాల వలన ఏర్పడిన కార్మికుల హక్కుల చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయమైన కార్మికుల హక్కుల కోసం ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి కార్మికులపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్,పాపయ్య గౌడ్, మల్లారెడ్డి, హనుమంతు, పాపిరెడ్డి, యాదగిరి,సిహెచ్ దాసు, బ్రహ్మానందం చారి, మనోజ్, ఎర్ర సైదులు,నరసింహారెడ్డి, బసవేశ్వర్,వెంకటేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ బుద్ధ విహార్ లో ఘనంగా వైశాఖ బుద్ధ పూర్ణిమ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 01 :
విశ్వశాంతి ప్రబోధకుడు తధాగత గౌతమ బుద్ధుని 2570వ. వైశాఖ బుద్ధ పూర్ణిమ జయంతి జిల్లా నిజామాబాద్ తిమ్మాపూర్ గ్రామంలో కీర్తి గాంచిన "మోక్షానంద బుద్ధ విహార్" లో ఘనంగా జరిగింది. వేడుకల్లో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఐతే మొదలు త్రిరత్న వందనంతో బోధన ప్రారంభమైంది. విశ్వప్రఖ్యాత బౌద్ధ పండితులు బంతే ధమ్మ రక్షిత గారి ప్రవచనాలు జరిగాయి. ఈ సందర్భంగా బంతే మాట్లాడుతూ గౌతముడు సకల మానవ జీవితంలో దుఃఖము ఉన్నదనీ, దానికి నివారణలో భాగంగా అష్టంగా మార్గాలు, పంచశీల సూత్రాలను పాటించి మానవ జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని ఆయన సూచించారు. తరువాత అరగంట సేపు ఉపాసకులు శ్రద్ధతో ధ్యానం చేయడం జరిగింది. బంతే ధమ్మ రక్షిత గారితో త్రిరత్న పంచశీల స్వీకారం చేయడం జరిగింది. చివర్లో గౌతమ్ ప్రసాద్, నూతుల రాజేశ్వర్ హాజరైన ఉపాసకులకు అన్నదానం చేశారు.



# ‘చేతికి వచ్చిన పంట బుగ్గి పాలు’

- అగ్నిప్రమాదంతో సుమారు 250 ఎకరాల్లో మొక్కజొన్న, వరి, జోన్న పంటల దగ్ధం
- కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలో విషాద ఘటన
- బాధితులను పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు....
- ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ
- చేతికొచ్చిన పంట కళ్ళముందే కాలిపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించిన రైతన్నలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని శేఖాపూర్, కొడిచెర్ల, అంతాపూర్ గ్రామాల్లో చేతికి వచ్చిన మొక్కజొన్న, వరి, జోన్న పంటలు బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదానికి కాలి బూడిదయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 250 ఎకరాల్లో పంట నష్టం సంభవించింది.

మద్నూరు మండలం శేఖాపూర్ శివారులో సుమారు 80 మంది రైతులు కొందరు తాము ప్రస్తుత రబీలో సాగు చేసిన పంటలు కోయగా, మరికొంతమంది మొక్కజొన్న కంకులను చేలలోనే కోసి కుప్పలుగా వేశారు. ఇంతలోనే జరిగిన అగ్నిప్రమాదంలో అవి ఆహుతి అయిపోయాయి. అలాగే కొడిచెర గ్రామ శివారులో జరిగిన అగ్నిప్రమాదంలో 25 ఎకరాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తమ పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడం



వల్లనే ఈ అగ్నిప్రమాదం సంభవించింది రైతులు అనుమానిస్తు న్నారు. ఈ సమాచారం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట



లక్ష్మీకాంతరావు బాధిత గ్రామాలకు చేరుకొని జరిగిన అగ్ని ప్రమాద స్థలాలను పరిశీలించి రైతులను ఓదార్చారు.

ఈ సంఘటనపై పకడ్బందీగా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వపరంగా రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులను పంట నష్టానికి సంబంధించిన నివేదికను త్వరగా తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించాలన్నారు.

# జోరుగా నల్లమట్టి దందా

## అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ రవాణా!

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 01:

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం దేవక్కపేట గ్రామం నుండి నల్లమట్టి అక్రమ రవాణా రోజు రోజుకు పెరుగుతోంది.గ్రామ పరిసర ప్రాంతాల నుండి టిప్పర్ల ద్వారా నల్లమట్టిని ఇతర మండలాలకు రాత్రింబగళ్ళు తరలిస్తున్నా,సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం



గమనార్హం. స్థానికుల సమాచారం ప్రకారం,రాత్రి వేళల్లో భారీగా నల్లమట్టి తరలింపు జరుగుతుండగా,ఎలాంటి అనుమతులు లేకుండా ఈ దందా కొనసాగుతోంది. అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అక్రమాలకు మరింత ఊతమిస్తోంది. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, “మా ప్రాంతంలోని విలువైన నల్లమట్టిని ఇలా అక్రమంగా తీసుకెళ్తుంటే మాకు నష్టం జరుగుతోంది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది” అని తెలిపారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, మైనింగ్ శాఖలు వెంటనే స్పందించి అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా లేక ఇదే తీరుగా కొనసాగుతుందా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# కార్మికులు లేకపోతే ప్రపంచం లేదు

## కార్మికులు అంటే బానిసలు కాదు

## కార్మికుల హక్కులపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్, మే 1 (ప్రజా కలం ప్రతినిధి)

కార్మికులు లేకపోతే ప్రపంచమే నిలవదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.




కార్మికులు బానిసలు కాదని, వారు వెట్టి చాకిరి చేసే వారు కాదని స్పష్టం చేశారు. కార్మికుల శ్రమతోనే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగుతుందని అన్నారు.కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో చట్టాలు తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎనిమిది గంటల పనివిధానాన్ని అమలు చేయడంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఇక ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్రం కార్మికుల గొంతు కోస్తోందని, ప్రధాని మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు.కార్మికుల హక్కులకు భంగం కలిగితే కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోదని మహేష్ గౌడ్ హెచ్చరించారు.

# ఫాం ల్యాండ్ పేరు తో మోసాలు.

## - ప్రభుత్వ ఆదాయానికి గండి.

- రైతుల నుండి ఎకరాల్లో కొని గుంటలుగా విభజించి సొమ్ము చేసుకుంటున్న రియల్ బ్రోకర్లు.
- ఆకర్షనీయమైన బ్రోచర్ల తో సామాన్య ప్రజల జేబులకు చిల్లులు .
- ప్రతి ఆదివారం వస్తే చాలు నారాయణ్ ఖేడ్ మారు మూల గ్రామాల్లో వాహనాల సందడి.
- కొంత మంది బ్రోకర్ల ద్వార జనాలను తరలించి వారికి మంచి భోజనాల ఏర్పాటు.
- కొందరు అవినీతి అధికారుల అండదండలతో గుంటల్లో భూములు అమ్మకాలు పట్టించుకోని జిల్లా అధికారులు.
- జిల్లా కలెక్టర్ ఈ మారు మూల ప్రాంతం పై దృష్టి సారించాలని కోరుతున్న ప్రజలు

సంగారెడ్డి ప్రతినిధి మే 01( ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఫార్మ్ ల్యాండ్ మోసాలు ఇష్టా రాజ్యంగా కొనసాగుతున్న ఇష్టం ఉన్నట్టు హైదరాబాద్ నుండి ప్రజలను తీసుకొచ్చి మోసాలకు గురి చేస్తున్నారు.. తక్కువ రేట్లకు భూములు తీసుకొని గుంటల చొప్పున అమ్ముతూ మోసాలు చేస్తున్నారు. హైదరాబాద్ నుండి తీసుకొచ్చి అమాయక ప్రజలకు బోల్తా కొట్టిస్తున్నారు. పండ్ల చెట్లను పెట్టి నారాయణఖేడ్ మండలంలోని రుద్రారం గ్రామ శివారులో ఉన్న సి ఆర్ ఆర్ ఫాం పేరుతో గట్టుపై ఉన్న భూమిని దాంట్లో లో చెట్లను పెట్టి మాయ చేస్తున్నారు. పెద్ద పెద్ద బోర్డులు పెట్టి బోర్లతో మాయం చేసి అమాయక ప్రజలను ఇష్టా రాజ్యంగా డబ్బులు దొచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు కొన్ని వెంచర్ల పైన కలెక్టర్ వరకు ఫిర్యాదులు కూడా జరిగాయి. అధికారులు పట్టించు కోవడం లేదు వెంచర్లపై చర్యలు తీసుకోవాలని బాధ్యతలు వేడుకుంటున్నారు. రెండు లక్షల గుంట మూడు లక్షల గుంట భూమి అంటూ సంవత్సరంలోనే లాభాలు చూపిస్తామంటూ కొత్త కొత్త మోసాలు చేస్తున్నారు. ఆదివారం వచ్చిందంటే చాలు. నారాయణఖేడ్లో దళారులు




ప్రత్యక్షమవుతారు హైదరాబాద్ నుండి వాహనాలు లో తీసుకువచ్చి అక్కడ భోజనం పెట్టి చాలా మంచి వెంచర్ ఇక్కడ తీసుకోండి కొద్ది రోజుల్లో పెట్టుకున్న చాలా వస్తాయి చెప్పుకుంటూ నమ్మిస్తున్నారు. ఎందుకంత మోసం చేస్తున్నారని కొంతమంది బాధితులు అంటున్నారు. ఇకనైనా ఈ మారుమూల ప్రాంతం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రథమ కర్తవ్యం

## మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.సుమతి ఐపీఎస్

## సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కట్టడిపై ప్రత్యేక దృష్టి

## టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్ తో నేరాలకు చెక్..

## క్వాలిటీ ఆఫ్ పోలీసింగ్ పై దృష్టి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పెద్దపీట




మల్కాజిగిరి,మే01 (ప్రజాకాలం ప్రతినిధి):

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారిణి బి. సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ మల్కాజిగిరికి మొదటి మహిళ పోలీస్ కమిషనర్ గా నియమించడం ఆనందంగా బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలకు అత్యంత పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే తన ప్రథమ కర్తవ్యమని సీపీ పేర్కొన్నారు.మల్కాజిగిరి కమిషనరేట్‌కు ప్రశాంతమైన ప్రాంతంగా మంచి పేరుంది.ఆ ఖ్యాతిని కాపాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సాంకేతికతతో నేరాలకు చెక్ నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజీని) విస్తృతంగా వినియోగిస్తామని సీపీ తెలిపారు. AI ఆధారిత వినియోగిస్తమన్నారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠినంగా ప్రాసెస్ ఓరియెంటెడ్ అండ్ రిజల్ట్ ఓరియెంటెడ్ అప్రోచ్ తో వ్యవహరిస్తామని, బాధితులకు సమాచార పూరిత త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నేరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. మాదకద్రవ్యాల కట్టడి.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సమాజానికి పెను సవాలుగా మారిన “మాదకద్రవ్యాల (డ్రగ్స్)” అక్రమ రవాణా, వినియోగంపై ప్రివెన్షన్, డిటెక్షన్ ఎఫెక్టివ్ ఇన్వెస్టిగేషన్ పై దృష్టి పెడతామనీ ఆమె హెచ్చరించారు.యువత మత్తుకు బానిస కాకుండా ఏ ఐ ఆధారిత నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే,కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని,ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.”మహిళా పోలీస్ కమిషనర్‌గా నన్ను నియమించిన ప్రభుత్వానికి, సహకరించిన డీజీపీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకతతో మా టీమ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆమె అన్నారు.

# కోకాకోలా కంపెనీ వద్ద ఘనంగా మే డే వేడుకలు

మల్కాజిగిరి,మే05(ప్రజా కలం ప్రతినిధి)

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా శుక్రవారం కోకాకోలా కంపెనీ వద్ద ఐఎన్‌టియుసి తెలంగాణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నాయకులు కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ,కార్మిక హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మరియు కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పోతుల వినోద్ యాదవ్, వెంకన్న,హమీద్,ఫారుక్, మంద భాస్కర్ మాదిగ, చందు,ముక్తార్ ప్రేమ్ మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్,మహిళా నాయకురాలు మహమూదా,యాకూబ్, సయ్యద్,లక్ష్మణ్,హరీష్ నాని,యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ హిందుస్థాన్ కోకాకోలా మార్కెటింగ్ గ్రోత్ రిప్రజెంటేటివ్ ఎంప్లాయీ యూనియన్ తరపున సంజీవ్ రెడ్డి,చంద్రశేఖర్,వసంత్ కుమార్,శివశంకర్,అనిల్ కుమార్,దిలీప్,ఖాజా పాషా,డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# తార్నాకాలో ఘనంగా మే డే వేడుకలు: కార్మిక సంక్షేమమే ధ్యేయం

తర్నాక:మే 1: ప్రజా కలం ప్రతినిధి

తార్నాకాలోని మాజీ డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.. గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఖఖజ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొని INTUC, కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగరవేశారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర అమోఘమని, వారి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు. జీహెచ్ఎంసీ శానిటేషన్ కార్మికుల సేవలను కొనియాడుతూ, వారికి కనీస వేతనాలు,ఆరోగ్య భద్రత, బీమా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్మికుల పిల్లల విద్య, గృహ వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ సిబ్బందిని శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్, అబ్దుల్ రషీద్, కృష్ణ గౌడ్, మేరీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## -అధికారులు సమన్వయంతో పనిచేయాలి-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ మే 01(ప్రజాకలం ప్రతినిధి) నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం లేకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 3వ తేదీన నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 479మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు వారు తెలిపారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే ఒక పరీక్ష కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా చదివి చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని వారు సూచించారు. ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పరీక్షా కేంద్రంలో సిఎస్, అబ్జర్వర్లు, ఇతర సిబ్బంది తోపాటు తహసీల్దార్ స్థాయి అధికారులు, ఎస్సై, ఒక గన్మెన్, నలుగురు కానిస్టేబుల్స్ తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద163 బి.ఎన్.ఎస్ సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరఫున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాథమిక వైద్యం, అంబులెన్స్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు సూచనలు సలహాలు అందించారు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, చేతి గడియారాలు, బ్లూటూత్ పరికరాలు, బ్యాగులు, కాలిక్యులేటర్లు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు. అంతేకాకుండా పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5:.00 గంటల వరకు ఉంటుంది. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనువదించడం జరుగుతుంది.అభ్యర్థులు మధ్యాహ్నం 1:30 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.

ఫోటో ఐడి ప్రూఫ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకువెళ్ళాలి. మడమలు తక్కువగా ఉన్న చెప్పులు ధరించాలి షూస్ ధరించకూడదు. మెడలో గొలుసులు, ఉంగరాలు, చెవి కమ్మలు, ముక్కు పుడకలు వంటి లోహ ఆభరణాలు ధరించకూడదు. మధ్యాహ్నం 1:30 తర్వాత లోనికి అనుమతించరు. అడ్మిట్ కార్డు ఫోటో ఐడి ప్రూఫ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకువెళ్ళాలి వారు సూచించారు.



# నీట్ (యూజీ)--2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి .

## అభ్యర్థులు మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి: - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .

సంగారెడ్డి, ప్రతినిధి మే 01(ప్రజా కలం): జిల్లాలో మే 3, 2026 (ఆదివారం)న నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లా పరిధిలోని 8 పరీక్షా కేంద్రాలలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.



తప్పనిసరిగా అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి:ఇ

-ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు

-ఆధార్ / పాన్ / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు

-రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో

-పారదర్శకమైన నీటి బాటిల్ మాత్రమే

పాటించాల్సిన సూచనలు : అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ (మధ్యాహ్నం 1:30 గంటల)సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రం లోనికి చేరుకోవాలి

-తేలికపాటి దుస్తులు ధరించాలి

-స్లిప్పర్లు లేదా తక్కువ ఎత్తు ఉన్న చెప్పులు మాత్రమే ధరించాలి

-ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి

-పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి

నిషేధిత వస్తువులు (ఇతీతం):,

భారీ డిజైన్లు, పెద్ద బటన్లు, బహుళ పొరల దుస్తులు ధరించరాదు

షూస్, బూట్లు, హైహీల్స్ ధరించరాదు

మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు తీసుకురావద్దు

బ్యాగులు, పర్సులు, బెల్టులు, నగలు ధరించరాదు

స్వంత పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు తీసుకురావద్దు

ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు

అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రానికి సంబంధించిన చిరునామాను ముందురోజే ధృవీకరించుకుని, సమయానికి కేంద్రానికి చేరుకునేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పరీక్షను సజావుగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు సహకరించాలని ఆయన కోరారు.

# మల్లన్న స్వామి ఆలయంలో ఘనంగా పూజలు



మెదక్ మే 01 (ప్రజాకలం ప్రతినిధి) బుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ మండలం మంబోజిపల్లి శివారులోని కొయ్యగుట్ట వద్ద వెలిసిన శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో భక్తులు ఆదివారం శుక్రవారం రోజుల్లో స్వామి వారి దర్శనం కోసం తరలి వచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించగా, మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా పూజా కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.బుద్ధ పౌర్ణమి సందర్భంగా భక్తులు హోమం కార్యక్రమని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ పుణ్యదినాన మల్లన్న స్వామిని దర్శించుకుంటే శుభఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. బుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఫార్మర్స్ వీక్ విజయవంతానికి అధికారులకు సూచనలు.



సిద్దిపేట ప్రజాకలం మే 01.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్, "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ, మే 4 నుండి ప్రారంభమయ్యే "ఫార్మర్స్ వీక్" కార్యక్రమం, ప్రజావాణి నిర్వహణ, ఉపాధి హామీ పథకం, ధాన్యం-మక్క కొనుగోలు, నీట్ పరీక్ష నిర్వహణ వంటి అంశాలపై సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యమని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా రైతుల వివరాలు సేకరించి పథకాలను నేరుగా అందించవచ్చని చెప్పారు. జూన్ 2లోగా 100 శాతం నమోదు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ధాన్యం, మక్కల కొనుగోలు సకాలంలో జరగాలని అన్నారు. చెరువులు, కాలువల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు మాట్లాడుతూ మే 4 నుంచి 9 వరకు నిర్వహించనున్న ఫార్మర్స్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేసి జూన్ 2లోగా పూర్తి చేయాలని, ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ఫార్మర్స్ వీక్ సందర్భంగా సహజ వ్యవసాయం, ఉద్యాన పంటలు, రుణాలు, సౌర విద్యుత్, పశుసంవర్ధక, నీటిపారుదల వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులు సూచించారు.

# వైభవంగా శ్రీ రంగనాథుని రథోత్సవం

మెదక్ మే 01(ప్రజాకలం ప్రతినిధి) కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో కొలువైన శ్రీ భూనీలా సమేత శ్రీ రంగనాయక స్వామి పంచాహ్నిక కళ్యాణ,రథోత్సవ వేడుకలు చివరి రోజు శుక్రవారం ముగిసాయి.ఈ వేడుకల్లో తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవ వైభవంగా నిర్వహించారు.పురవీధుల గుండా సాగిన స్వామివారి రథోత్సవానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామిని



కనులారా దర్శించుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారికి పూజా కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు.ఆలయ ఆవరణలో హోమం పూర్ణాహుతి,ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారికి చక్ర స్నానాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తులకు గోవింద నామాల మధ్య కొనసాగింది.ఈ కార్యక్రమంలో భక్తులు సైతం చక్రస్నానాన్ని ఆచరించారు.ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అనంతరం జరిగిన స్వామివారి ఉంజల్ సేవా కార్యక్రమంలో భక్తులు పోటీపడి పాల్గొని స్వామి వారికి లాలి పాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వర్ణలత విజయ్ కుమార్, ఆలయ అభివృద్ధి సమితి,భజన మండలి సభ్యులు బొద్దుల వెంకటనారాయణ,బండి పోచయ్య, గోపిగారి లింగం గౌడ్, మాసిని అశోక్, కామిని ప్రభాకర్,శ్రీనివాస్, కోనాపూర్ మాజీ సర్పంచ్ మంసన్ పల్లి వెంకటేశం, నీలకంటి రమేష్, కిట్టు పంతులు, అల్లి వీరేశం, వద్ది రాములు,కూర్మ మల్లయ్య, పాడేపు వెంకట్, బొద్దుల మహేందర్, నేతిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్, అన్నపూర్ణకు ఘన సన్మానం

గజ్వేల్:01 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు ఐజీవల రాష్ట్ర ఉత్తమ గైనకాలజిస్ట్ గాను మరియు ఉత్తమ డి.సి.హెచ్.ఎస్. అవార్డు తీసుకున్నందుకు డాక్టర్ అన్నపూర్ణ ని విజయ డైరీ మేనేజర్ శర్మ్మ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గజ్వేల్ జిల్లా కేంద్ర



ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయం కేవలం తన ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని ఆసుపత్రిలోని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసిన అంకిత భావానికి ఈ గౌరవం దక్కిందని కొని ఆడినారు.శానిటేషన్ సిబ్బంది ఒక కుటుంబంగా కలిసి పనిచేయడం వల్లనే ఈ గుర్తింపు లభించింది అన్నారు.ఈ అవార్డు నాపై బాధ్యత మరింత పెంచిందన్నారు సిద్దిపేట జిల్లాలోని వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా చేసేందుకు నా వంతు కృషి చేస్తామన్నారు.నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, దీపక్,అంజనేయులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో ఘనంగా 141వ అంతర్జాతీయ మేడే వేడుకలు

## -శ్రమను ఆయుధంగా చేసుకొన్న ప్రతి కార్మికుడు ఒక యోధుడే

## -పాశికంటి నర్సింలు, వైస్ ప్రెసిడెంట్, రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్



గజ్వేల్:01 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ జిల్లా ఆసుపత్రి నందు శుక్రవారం రోజున అంతర్జాతీయ 141వ మేడే దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కార్మిక నేతలు,వైద్య సిబ్బంది పాల్గొని కార్మిక వర్గ పోరాట పటిమను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పాశికంటి నర్సింలు ఉన్న జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం వారువిమాట్లాడుతూ "శ్రమిద్దాం, శ్రమను గౌరవిద్దాం, చెమట చుక్కల విలువను కాపాడుకుందాం" అని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శ్రమ శక్తికి రాజ్యాధికారంలో తగిన వాటా కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టి.ఎస్.యు.టీ.ఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వల్లి అహ్మద్ మాట్లాడుతూ మేడే ఆవిర్భావం గురించి వివరించారు. 1886లో చికాగో నగరంలోని హే మార్కెట్ వద్ద కార్మికులు చేసిన వీరోచిత పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న 8 గంటల పని దినమని గుర్తు చేశారు.ఎనిమిది గంటల పని,ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటలు కుటుంబం కోసం అనే నినాదంతో కార్మికులు ప్రాణత్యాగాలకు వెనుకాడలేదన్నారు.నాటి పోలీసు కాల్పుల్లో అమరులైన వారి స్మృత్యర్థం ప్రపంచవ్యాప్తంగా మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ స్వామి,మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి,గజ్వేల్ జిల్లా ఆసుపత్రి బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాసచారి, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్ విమల, స్వర్ణలత,శిరీష,రమాదేవి,మోహన్ బండారి,హెడ్ నర్సులు ఉమామహేశ్వరి, రోజులిన్,ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మోహరాజ్ భాను,సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీ,నర్సింగ్ ఆఫీసర్స్ రేష్మ, శశికళ,సువర్ణ,ఉమా,షాహిని,ఈసీజీ టెక్నీషియన్ రాజు హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఎం.ఆర్.డి. ఇన్చార్జి సుధాకర్,ఎన్.రమేష్, ఓటి టెక్నీషియన్ బూరుగుపల్లి వెంకటేష్,ఆరోగ్య మిత్ర నరేందర్,శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్,నరేష్, రంగారెడ్డి,రఫీ,శానిటేషన్ సిబ్బంది సుజాత, రాజమణి, మైస పోచమ్మ, లక్ష్మీ లచ్చమ్మ, బాలయ్య,సెక్యూరిటీ సిబ్బంది మహేందర్,నాగరాజు, మరియు పారామెడికల్, శానిటేషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ బస్ స్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

## వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

## - డిపో మేనేజర్ పవన్ కుమార్

గజ్వేల్:01 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత క్లబ్, ఆధ్వర్యంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ యాజమాన్యం సహకారంతో,కీ"శే గంగిశెట్టి రాజేశం పోచమ్మ దంపతుల జ్ఞాపకార్థం, ప్రజ్ఞాపూర్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో సామాజిక



బాధ్యతగా వాసవి క్లబ్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులకు, పాదచారులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఏటా వాసవి క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జగ్గయ్యగారి శేఖర్,వాసవి క్లబ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధి భిక్షపతి,గంగిశెట్టి నాగమణి, సునీత,గంగిశెట్టి బాలయ్య, గంగిశెట్టి అంజనేయులు,గంగిశెట్టి ఉమేష్ కుమార్,గంగిశెట్టి భాస్కర్,గంగిశెట్టి సంతోష్ కుమార్,కొమురవెల్లి నరేష్, రామారం రమేష్,బిక్కుమల్ల నాగేష్,తోట ప్రకాష్,గంగ రమేష్ మల్యాల భద్రయ్య కైలాస ప్రశాంత్,కాశీనాథ్ ఎర్రం విక్రమ్, బుస్సా నితీష్,గుడాల మెట్టయ్య, సిద్ది నవీన్,సంగుపూరు శంకరయ్య,ఉప్పల చంద్రశేఖర్, మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ డిసబుల్డ్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్‌కు ఘన సన్మానం

గజ్వేల్:01 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది డిసేబుల్డ్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన శంభుగారి ప్రశాంత్‌ను శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగ్ రావు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ వికలాంగుల క్రికెట్ జట్టులో రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని,ప్రశాంత్ మరిన్ని విజయాలు సాధించి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రశాంత్‌ను శాలువాతో కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో మామిడి శంకర్,తాళ్ల నాగరాజు,హనుమంత్ రెడ్డి,శంకరప్ప, ఎర్రవాద బాలకృష్ణ,షేక్ షాదుల్, శ్యామల ప్రవీణ్,మేర వేణు,శివ,ఎండి అల్తాఫ్,నవీన్,గుంటుకు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ స్వామిని దర్శించుకున్న ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

## అంగడిపేట హనుమాన్ దేవాలయంలో మరకత లింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

గజ్వేల్:01 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయంలో శుక్రవారం మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవము, హోమం నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు,హనుమాన్ స్వామిని దర్శించుకుని నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ,హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని పురాతన అంగడిపేట హనుమాన్ దేవాలయం ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది,నూతనంగా మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని యువత సన్మార్గంలో నడవాలని, అందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని స్వామివారిని



వేడుకోవడం జరిగిందని అన్నారు.వారితోపాటు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ చందన రవీందర్,కౌన్సిలర్స్ గోలి మమత సంతోష్,స్వప్న సురేష్,ఆత్కెల్లి శ్రీనివాస్, నాయకులు మన్నె వెంకటేష్, ఉడెం కృష్ణారెడ్డి, కొమరవెల్లి శంకరయ్య, దూలగుంట గాలయ్య, గడియారం స్వామి చారి, గుడాల దామోదర్, దుబకుంట లక్ష్మణ్,కైలాస శ్రీనివాస్, బెజుగామ రాజు,విజయ్, ప్రభాకర్, శ్రీహరి,కాపర్తి వైకుంఠం, కైలాస ప్రశాంత్, షేర్ల నర్సింలు, బైర రవి,సూరజ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు



## షహీద్ నందరాజ్ గౌడ్ 67వ జయంతి సందర్భంగా ఘన నివాళులువేడుకలు

హైదరాబాద్,మే 01(ప్రజాకాలం ప్రతినిధి)

తిలక్ నగర్ మాజీ కార్పొరేటర్ ఐఎస్ఐ ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన దివంగత షహీద్ నందరాజ్ గౌడ్ 67వ జయంతి వేడుకలు శుక్రవారం బాగ్ అంబర్పేటలో గల ఆయన స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్.గౌతంరావు ముఖ్య అతిథిగా హాజరై స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు లలితా నందరాజ్ గౌడ్,రోహిత్ నందరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఎండ నుండి రక్షించుకునేందుకు గొడుగు లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రతినిత్యం పారిశుద్ధ కార్మికుల కష్టాన్ని ఫలితమే మన రోడ్లు శుభ్రంగా ఉంటున్నాయని అదే విధంగా నరేంద్ర మోడీ పిలుపుమేరకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇ ఎస్ ధనంజయ,డాక్టర్ హరిచరణ్,డాక్టర్ పాండురంగయ్య,సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడలి అజయ్ కుమార్ , ఓబీసీ మోర్చా నాయకులు అర్చిని రమేష్ ,డివిజన్ అధ్యక్షులు నాగరాజ్ చారి , మహిళా మోర్చా అధ్యక్షురాలు కనక లక్ష్మీ , వరలక్ష్మి,కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 3న హిందూ సమ్మేళనం, జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు

కంటోన్మెంట్: మే 1 ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్రహిల్స్ లోని పహాడీ హనుమాన్ టెంపుల్ లో ఈ నెల 3న నిర్వహించబోతున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు నిచ్చారు. బాలంరాయి సొసైటీలో స్థానికులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం బైక్ ర్యాలీని నిర్వహించారు. యువకులతో కలిసి బైక్ నడిపారు. హిందూ సమ్మేళనంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కాషాయ, భజ్ రంగ్ దళ్ జెండాలు పట్టుకుని స్థానికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు ప్లీజ్ రియంబర్మెంట్స్ విడుదల చేయాలి- ఏబీవీపీ డిమాండ్

మల్కాజిగిరి,మే01,(ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫ్లీజ్ రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది.ఏబీవీపీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో




శుక్రవారం నిరసన దీక్షను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు బకాయి ఉన్న పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ రూపాయలు 10వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రేవంత్ సర్కారు గతంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని,ఫీజు బకాయిలను చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర కష్టాలు పడుతున్నారని,విద్యార్థులకు నష్టం జరిగే చర్యలను తిప్పికొడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్యామ్ కిరణ్ ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఘనంగా 'మే' డే వేడుకలు

### పార్టీ, కార్మిక జెండాలు ఎగురవేసిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ :మే 1: ప్రజా కలం ప్రతినిధి

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర సేన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ



రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మే డే జెండాతో పాటు కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్మికులు, కర్షకులకు 'మే' డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక అమరవీరులకు నివాళులు అర్పించారు. మే డే వేడుకల్లో ఆటో యూనియన్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.




## మే డే స్ఫూర్తితోనే కార్మికుల హక్కుల సాధన: మాజీ ఎమ్మెల్యే వెంకట్ రెడ్డి

కంటోన్మెంట్ : మే 1: ప్రజా కలం ప్రతినిధి

చికాగో నగర వీధుల్లో కార్మికులు చిందించిన రక్తం నుంచే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు అనుభవిస్తున్న హక్కులు ఉద్భవించాయని సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే వెంకట్ రెడ్డి అన్నారు. 141వ మే డే వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాడు చికాగోలో ప్రాణ త్యాగాలకు వెరవకుండా పోరాటం చేయడం వల్లే ఎనిమిది గంటల పని సమయం సాధ్యమైందని, అది చారిత్రాత్మక విజయమన్నారు.. రాజ్యాంగం కల్పించిన కూడు, గూడు, విద్య, వైద్యం కనీస సౌకర్యాలు ప్రతి కార్మికుడికి దక్కాలన్నదే ఈ పోరాటాల ఆశయమని ఆయన స్పష్టం చేశారు.?అయితే, దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ 44 చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వల్లనే దేశవ్యాప్తంగా కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 20 కోట్ల మంది కార్మికులు సార్వత్రిక సమ్మె చేపట్టి మోడీ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినా, ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో వచ్చిన బీఎన్ఎస్ వంటి మార్పులు కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.?మరోవైపు రైతాంగ సమస్యల పైన కూడా వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 64 లక్షల టన్నుల ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ సిస్టమ్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ఐకేపీ, సింగిల్ విండో విధానం ద్వారానే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, అకాల వర్షాలకు పంట తడిసి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. కేవలం పోరాటాల ద్వారానే హక్కుల సాధన సాధ్యమని, రైతులు, కూలీలు, కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో కార్మిక నేత నర్సింహా, మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవేందర్, కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు..

## టీఆర్ఎస్‌లోకి మాజీ మంత్రి బోడ జనార్దన్

### కల్వకుంట్ల కవితతో భేటీ.. త్వరలో చేరిక



హైదరాబాద్, మే 01: ప్రజా కలం ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బోడ జనార్దన్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) తీర్థం పుచ్చుకోనున్నారు.బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయం లో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతంపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అతి త్వరలోనే తన అనుచరులు, భారీ క్యాడర్‌తో కలిసి అధికారికంగా పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.?ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోడ జనార్దన్, ముఖ్యంగా సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో పార్టీని మరింత శక్తివంతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

?నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. మంత్రిగా

బోడ జనార్దన్ రాజకీయ ప్రస్థానం అత్యంత సుదీర్ఘమైనది. మంచిర్యాల జిల్లా చెన్నూరు శాసనసభ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆయన వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి రికార్డు సృష్టించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కేబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి తనదైన ముద్ర వేశారు. ఉమ్మడి జిల్లా రాజకీయాలపై పట్టున్న జనార్దన్ రాకతో టీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సి.వి. ఆనంద్ బాధ్యతలు

### సాంకేతికతకు పెద్దపీట,డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం



హైదరాబాద్, మే 1:ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ, రాష్ట్ర పోలీసు శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు.

?ముందస్తు నిఘా – సాంకేతికతకు పెద్దపీట

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కేవలం నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే, నేరం జరగకముందే పసిగట్టే ముందస్తు నిఘా వ్యవస్థను (ప్రాతీవ–వఎజ్అజవ్రూశీశ్రీఅఎ– అఅస్త్ర) బలోపేతం చేస్తామని డీజీపీ స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఊ×), డ్రోన్ టెక్నాలజీని దర్యాప్తులో భాగం చేస్తామని, ముఖ్యంగా దర్యాప్తు లోపాల వల్ల నేరస్తులు తప్పించుకోకుండా పక్కాగా డాక్యుమెంటేషన్ చేసేందుకు ఏఐ టూల్స్ వినియోగిస్తామని తెలిపారు.

?డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం :యువతను పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు విద్యాసంస్థల్లో 'యాంటీ డ్రగ్స్ కమిటీల'ను ఏర్పాటు చేస్తామని, సైబర్ నేరాల నియంత్రణకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోను మరింత శక్తివంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే మహిళల భద్రత, బాలల అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాల్లో రాజీలేని పోరాటం చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో'ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

?శాఖ పునర్వ్యవస్థీకరణ – ఉద్యోగ భర్తీ

నక్సలిజం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో గ్రేహౌండ్స్, ఎస్ఐబిలోని అదనపు సిబ్బందిని ప్రస్తుతం అవసరమైన నార్కోటిక్స్, సైబర్ విభాగాలకు బదిలీ చేయనున్నట్లు డీజీపీ వివరించారు. రాష్ట్రంలో సుమారు 19 వేల పోలీస్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే 5 వేల నియామకాలకు ఆమోదం లభించిందని ఆయన తెలిపారు. ఏసీబీ, సీఐడీ విభాగాలకు పూర్వవైభవం తీసుకువస్తామని, క్షేత్రస్థాయి అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే 'మైక్రో మేనేజ్‌మెంట్' ద్వారా వారి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు.

?సోషల్ మీడియా పై దృష్టి–రాజ్యాంగబద్ధమైన భావప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తామని, అయితే సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలకు దిగితే కఠిన చర్యలు తప్పవని డీజీపీ హెచ్చరించారు. వివాదాస్పద ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది దశలో ఉందని, త్వరలోనే సమీక్షించి చార్జ్ షీట్ దాఖలు చేస్తామన్నారు.ఈ సమావేశంలో డీజీ మహేష్ ఎం. భగవత్, టీఎస్ఎల్పీఆర్బీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, సీఐడీ డీజీ చారు సిన్హా, అనిల్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## భేటీ జన్మోత్సవ్ వేడుకలు -- అవగాహన కార్యక్రమం.

సిద్దిపేట ప్రజాకలం మే 01.

దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియల్ సెక్టార్ గొడుగుపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ జన్మోత్సవ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం, బేటీ బచావో బేటీ పడావో పథకం భాగంగా రెండోసారి ఆడపిల్లకు జన్మనిచ్చిన కుటుంబాలకు భేటీ జన్మోత్సవ్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి హెచ్ ఆర్ పంపిణీతో పాటు సి బి ఈ ఈవెంట్స్‌లో భాగంగా సుపోషణ దివాస్ నిర్వహించారు. అలాగే బాల్యవివాహాల నిషేధ చట్టం, బేటీ బచావో బేటీ పడావో పథకం ముఖ్య ఉద్దేశాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళల హక్కులు, పిల్లల హక్కులు, పోక్సో చట్టం, చైల్డ్ లేబర్ యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. అదనంగా చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181 పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. గిరిజ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆర్థిక అక్షరాస్యత నిపుణులు ఎస్. నాగరాజు, ఉప సర్పంచ్ దుర్గని దీపికా మధుసూదన్, అంగన్వాడి టీచర్లు నాగాంజలి, రేఖ, అంగన్వాడి హెల్పర్, అంగన్వాడి తల్లులు పాల్గొన్నారు.

## ఈ నెల 3న హిందూ సమ్మేళనం, జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు

కంటోన్మెంట్: మే 1 ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్రహిల్స్ లోని పహాడీ హనుమాన్ టెంపుల్ లో ఈ నెల 3న నిర్వహించబోతున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని




జయప్రదం చేయాలని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు నిచ్చారు. బాలంరాయి సొసైటీలో స్థానికులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం బైక్ ర్యాలీని నిర్వహించారు. యువకులతో కలిసి బైక్ నడిపారు. హిందూ సమ్మేళనంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కాషాయ, భజ్ రంగ్ దళ్ జెండాలు పట్టుకుని స్థానికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.